PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 116 | విజయవాడ, గురువారం 28 నవంబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 28 November 2024 | Rs

8 నుండి సాగునీటి సంఘాల ఎన్నికలు

- పోలవరం పనుల పురోగతిపై వెబ్‌సైట్
- జలవనరుల సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు

2



డింగ్‌కు గుకేశ్ ఝలక్

మూడోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్‌పై గెలుపు

6



లోక్‌సభలో నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్షాల సభ్యులు

రెండో రోజూ

స్తంభించిన పార్లమెంట్

అదానీ వ్యవహారంపై జెపిసి విచారణకు పట్టుబట్టిన ప్రతిపక్షాలు

తిరస్కరించిన ప్రభుత్వం

ఉభయ సభల్లో గందరగోళం: నేటికి వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అదానీ ముడుపుల వ్యవహారం రెండో రోజూ పార్లమెంటును కుదిపేసింది. దీనిపై జెపిసితో విచారణ జరిపించాలని ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. అవి ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరిస్తున్నట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించారు. దీంతో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు సభా మధ్య భాగంలోకి దూసుకెళ్లిన నిరసన తెలపగా, మిగతా ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేచి నడవలో నిలబడి నినాదాలు చేశారు. ప్రశ్నోత్తరాలను అనుమతించాల్సిందిగా వారికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఈ గందరగోళం మధ్య బిజెపి ఎంపీ అరుణ్ గోవిల్ ఒక ప్రశ్న అడిగారు. అయినా, నిరసనలు కొనసాగడంతో సభను తొలుత మధ్యాహ్నానికి వాయిదా పడింది. ఆ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను గురువారానికి వాయిదా వేశారు. ఎగువ సభలోనూ ఇదే పరిస్థితి. దీంతో సభను 11.30 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభను ఛైర్మన్ ధన్‌కర్ గురువారానికి వాయిదా వేశారు.

అదానీ జైల్లో ఉండాలి: రాహుల్ గాంధీ

వేల కోట్ల రూపాయాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ జైల్లో ఉండాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. చిన్న, చిన్న ఆరోపణలతోనే వందలాది మందిని అరెస్టు చేశారని, అలాంటప్పుడు వేల కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీని ఎందుకు అరెస్టు చేయరని ఆయన ప్రశ్నించారు. బుధవారం లోక్‌సభ వాయిదా పడిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్ష నేత రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, "అదానీ ఆరోపణలను అంగీకరిస్తారని మీరు అనుకుంటున్నారా? ఆయన ఎప్పటిలానే బుకాయిస్తారు. ఆయన పాల్పడిన ఆర్థిక నేరాలకు జైలులో పెట్టాలి. కానీ, దీనికి భిన్నంగా ప్రభుత్వం ఆయనను కాపాడేందుకు యత్నిస్తోంది. ఇది చాలా దారుణం" అని రాహుల్ విమర్శించారు.

ఇదిలా వుండగా సంభాల్ హింసపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని సమాజ్‌వాది పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ మాట్లాడుతూ సంభాల్ అంశంపై పార్లమెంటులో చర్చించాలని డిమాండ్ చేశారు.

ఎన్‌టిపిసిలోకి

అడ్డగోలుగా అదానీ!

చక్రం తిప్పిన అనకాపల్లి పార్లమెంట్ ప్రాంత 'కూటమి' ప్రజాప్రతినిధి

బొగ్గు సరఫరా పాత కాంట్రాక్టులన్నీ రద్దుకు యాజమాన్యంపై ఒత్తిడి?

అదానీ బొగ్గు కాంట్రాక్టు అమల్లోకి వస్తే విశాఖ పోర్టుపైనా ప్రభావం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను లోబర్చుకుని దేశ, విదేశాల్లో అనేక ఆర్థిక లూటీలకు పాల్పడిన గౌతమ్ అదానీ తాజాగా ఉమ్మడి విశాఖపట్నం ప్రాంతం పరవాడ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి) పవర్ ప్రాజెక్టులోకి అడ్డగోలు ప్రవేశానికి సిద్ధమయ్యాడు. సదరు సంస్థ టెండరు పిలవలేదు, బొగ్గు సరఫరాకు కొత్త కాంట్రాక్టర్లు కావాలని ఎక్కడా ప్రకటనా ఇవ్వలేదు. కానీ, అదానీ ఇక్కడకు ఎంట్రీ ఇచ్చేశాడు. రాష్ట్రం, కేంద్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని రూ.వందల కోట్ల కాంట్రాక్టులను కొల్లగొట్టే వ్యూహ రచన చేశాడు. 'ఈ వ్యవహారంలో మిగతా అన్నిచోట్ల మాదిరిగానే ప్రభుత్వ పాలకులు ఎలాగైతే అదానీకి సాగిలపడ్డారో అనకాపల్లి పార్లమెంట్ ప్రాంతంలోగల 'కూటమి'కి చెందిన 2024 ఎన్నికల్లో గెలిచిన ఓ ప్రజాప్రతినిధి అదానీ అడుగులకు మడుగులొత్తి ఎన్‌టిపిసి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి మరీ పాత కాంట్రాక్టులన్నింటినీ రద్దు చేయించడం ఈ ప్రాంతంలో తాజాగా చర్చనీయాంశమైంది. సోలార్ విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి అదానీ, అదానీ గ్రూపునకు చెందిన వ్యక్తులు దేశంలోని అధికారులకు ముడుపులు ముట్టజెప్పారని అమెరికా కోర్టులో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం ప్రస్తుతం అంతర్జాతీయంగా పెను సంచలనం రేకెత్తిస్తున్న తరుణంలోనూ పరవాడ ఎన్‌టిపిసిలో అడ్డగోలుగా అడుగు మోపి ఇది వరకు బొగ్గు సరఫరా చేసిన కాంట్రాక్టర్లను వెనక్కి నెట్టినట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమి (బిజెపి సహా) అధికారంలో ఉండడం, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండడంతో బొగ్గును ఇప్పటివరకూ ఎన్‌టిపిసికి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు బయటకు చెప్పుకోలేకపోతున్నారు. ఎన్‌టిపిసికి ఎన్ని వర్క్ ఆర్డర్లయితే ఉన్నాయో వాటన్నిటినీ అనకాపల్లి ప్రాంత 'కూటమి' ప్రజాప్రతినిది ద్వారా రద్దు చేయించినట్లు తాజాగా పరవాడ ప్రాంతంలో చర్చనీయాంశమైంది.

అదానీ బొగ్గు రాబోతుందంటూ కొత్త వ్యక్తులు రంగ ప్రవేశం

పరవాడ ఎన్‌టిపిసికి అదానీ బొగ్గు రాబోతుందంటూ పెద్ద ఎత్తున ఇక్కడ కాంట్రాక్టర్లు, ఉద్యోగుల్లో తాజాగా చర్చ సాగుతోంది. నాలుగు రోజుల క్రితం పరవాడ ఎన్‌టిపిసికి ఉత్తరాదికి చెందిన కొద్దిమంది వ్యక్తులు వచ్చి తాము అదానీ మనుషులమని ఎన్‌టిపిసికి అదానీ బొగ్గు రాబోతోందని అడిగిన వారికీ, అడగని వారందరికీ హిందీలో చెబుతూ తమకు నివాస భవనాలు కావాలంటూ ఎన్‌టిపిసి ప్లాంట్ చుట్టూ తిరిగారు. అదానీ బొగ్గు ప్రత్యేకమైనదని, ఎన్‌టిపిసికి ఇప్పుడు వచ్చే కోల్ కంటే నాణ్యమైనందని వీరు చెప్పినట్లు ఈ ప్రాంతానికి చెరందిన కొంతమంది 'ప్రజాశక్తి'కి తెలిపారు. కొద్దిమంది కాంట్రాక్టర్లను సైతం అదానీ మనుషులు ఈ సందర్భంగా కలవడంతో వారంతా తీవ్ర ఆందోళనలో పడ్డారు.

దేశంలో 2 ప్రాంతాల నుంచి ఎన్‌టిపిసికి బొగ్గు

బొగ్గును మండించడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సంస్థల్లో దేశంలో పరవాడలోని ఎన్‌టిపిసి (సింహాద్రి) ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. రోజుకు 2000 మెగావాట్ల థర్మల్ పవర్ ఇక్కడ ఉత్పత్తి జరుగుతోంది. దేశంలోని తాల్చేరు, సింగరేణి నుంచి రైలు వ్యాగన్లలో రోజుకు రెండుసార్లు బొగ్గు వస్తోంది. అదానీకి బొగ్గు కాంట్రాక్టు దక్కితే ప్రభుత్వ రంగ సంస్థకు బొగ్గు సరఫరాలో గుత్తాధిపత్యంతో ఎన్‌టిపిసినే మింగేస్తాడంటూ పలువురు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోర్టు ఉన్నతాధికారులు ఏమంటున్నారంటే...

విదేశాల నుంచి ఎన్‌టిపిసికి బొగ్గు ఇంతవరకూ సముద్రం ద్వారా రవాణా జరిగి విశాఖ పోర్టులోని డబ్ల్యు క్యు 1, 2 బెర్తుల మీదకు వచ్చి అక్కడి నుంచి వ్యాగన్లలో పరిశ్రమకు వెళ్తోంది. ఈ బొగ్గు సరఫరాలో పెత్తనం చిన్నా, చితక కాంట్రాక్టర్లు పోయి బడా కాంట్రాక్టరు అదానీ లాగేసుకుంటే వైజాగ్ పోర్టు నుంచి ఇంతవరకూ సరఫరా చేసే బొగ్గు ఇక్కడకు రాకుండా పోతుందని గంగవరానికి డైవర్ట్ అవుతుందని పోర్టు ఉన్నతాధికారులు బుధవారం రాత్రి ప్రజాశక్తికి తెలిపారు. గత ప్రభుత్వంలో అదానీకి గంగవరం పోర్టు వెళ్లిపోగా విశాఖ పోర్టు నుంచి కార్గోను దారి మళ్లించే కుట్రలు మిగతా 7లో

ఫార్మాలో విషవాయువు లీక్

- కార్మికుడు మృతి, ఎనిమిది మందికి అస్వస్థత
- ఇద్దరి పరిస్థితి విషమం
- ఠాగూర్ పరిశ్రమలో ఘటన
- బాధితులను ఆలస్యంగా ఆస్పత్రికి తరలించిన యాజమాన్యం
- ప్రమాదంపై సిఎం చంద్రబాబు ఆరా
- రూ.కోటి పరిహారమివ్వాలి : సిపిఎం, సిఐటియు

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న లోకనాథం, గనిశెట్టి సత్యనారాయణ

ప్రజాశక్తి- పరవాడ (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా పరవాడలోగల జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని ఠాగూర్ లేబొరేటరీలో మంగళవారం అర్ధరాత్రి విషవాయువు లీకై ఒక కార్మికుడు మృతి చెందాడు. ఎనిమిది మంది అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే యాజమాన్యం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. బాధితులను ఆలస్యంగా ఆస్పత్రికి తరలించింది. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీశారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... మంగళవారం అర్ధరాత్రి రియాక్టర్-కమ్-రిసీవర్ ట్యాంక్ (జిఎల్‌ఆర్-325) నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ (విషవాయువు) లీకై తొమ్మిది మంది అస్వస్థతకు గురయ్యారు. వారిని బుధవారం ఉదయం ఆరు గంటలకు యాజమాన్య ప్రతినిధులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాధితుల్లో ఒకరైన ఒడిశాకు చెందిన హెల్పర్ అమిత్ బాగ్ (23) మృతి చెందారు. షీలానగర్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది మందిలో మిగతా 7లో

మూడు రెట్లు పెరిగిన దొంగ నోట్లు

న్యూఢిల్లీ : భారత్‌లో పెద్ద నోట్లను రద్దు చేయడం ద్వారా దొంగ నోట్లను కట్టడి చేయడంతో పాటుగా దేశ, విదేశాల్లోని నల్లధనాన్ని వెలికితీస్తామని బీరాలు పలికిన ప్రధాని నరేంద్ర మోడీ ఆచరణలో ఘోరంగా విఫలమయ్యారు. కనీసం నకిలీ నోట్లను కూడా అరికట్టలేక మోడీ సర్కార్ చేతులెత్తేసింది. మూడేళ్లలో దొంగనోట్లు మూడు రెట్లు పెరిగిపో యాయి. 2018-19 నుంచి 2022-23 వరకు నకిలీ రూ.500 నోట్లు 317 శాతం పెరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2018-19లో రూ.500 విలువ కలిగిన మొత్తం 2186.5 కోట్ల నకిలీ నోట్లను గుర్తించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దీంతో పోల్చితే 2022-23లో ఏకంగా 9,111 కోట్ల దొంగ నోట్లు బయటపడ్డాయన్నారు. వీటిలో 316.6 శాతం పెరుగుదల చోటు చేసుకున్నట్లయ్యిందన్నారు. 2023-24లో రూ.500 నకిలీ నోట్ల సంఖ్య 85,711గా నమోదయిందన్నారు. 2018-19లో 2,184 కోట్ల రూ.2 వేల నకిలి కరెన్సీ గుర్తించగా, 2022-23లో రూ.980 కోట్లు నకిలీ పెద్ద నోట్లు బయటపడ్డాయి. 2023-24లో ఏకంగా 2,603.5 కోట్ల నకిలీనోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. 2024 మార్చి ముగింపు నాటికి మొత్తం కరెన్సీలో రూ.500 నోట్ల వాటా 86.5 శాతంగా ఉంది. గతేడాది ఇదే సమయానికి 77.1 శాతంగా ఉంది. గతేడా ది మేలో రూ.2వేల నోట్లను ఉపసంహరించుకోవడం ద్వారా రూ.500 నోట్లు ఎక్కువగా చలామణిలోకి వచ్చాయి.

దాగుడు మూతలు ఆపండి

- అదాని ఒప్పందాలను తక్షణమే రద్దు చేయండి
- సిపిఎం రాష్ట్రకమిటీ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దాడుగుమూతలు ఆపి అదానీతో చేసుకున్న ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది.ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వేలకోట్ల రూపాయల లంచాలు మెక్కి సెకి ద్వారా అదాని కంపెనీలతో వైసిపి ప్రభుత్వం చేసుకున్న అక్రమ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాల్సింది పోయి మీనమేషాలు లెక్కించడం రాష్ట్రప్రభుత్వ అసలు నైజాన్ని బయటపెడుతుందని ఆయన పేర్కొన్నారు. అధ్యయనమంటూ కాలయాపన చేస్తూ ఇంత పెద్ద కుంభకోణాన్ని మరుగుపర్చాలని చూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అవినీతిపై రంకెలు వేస్తూ ఇప్పుడు అదానికి తలవంచడటం సిగ్గుచేటని విమర్శించారు. అదాని గ్రూపు సంస్థల నుంచి రూ.1,750కోట్లు ముడుపులు తీసుకొని సెకి నుంచి యూనిట్ విద్యుత్ రూ.2.49లు చొప్పున కొనుగోలు చేయడానికి గత రాష్ట్రప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అమెరికా న్యాయస్థానంలో కేసు నమోదైన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుండా ఆ ఒప్పందాలపై టిడిపి కూటమి సర్కారు పునరాలోచన చేస్తున్నట్లు, రాజస్థాన్‌లో ఉత్పత్తి చేసిన కరెంట్‌కు బదులు రాష్ట్రంలో అదాని ప్లాంట్ ఏర్పాటు చేస్తే అంతరాష్ట్ర రవాణ చార్జి తగ్గిపోతుందని, కనుక చౌకగా కరెంట్ వస్తుందంటూ ప్రజల్ని నమ్మించడానికి పత్రికల్లో కట్టుకథలు రాయిస్తున్నారని పేర్కొన్నారు. మీడియాలో వస్తున్న వార్తలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. ఇవి వాస్తవమా? కాదా? ప్రభుత్వం చెప్పాలని కోరారు. సెకి ఒప్పందాల రద్దుపై కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నట్లు కూడా లీకులు వచ్చాయని తెలిపారు.అవి ఏపీ సాధ్యం కాకపోతే ధర తగ్గించి విద్యుత్ ఇవ్వండంటూ అదానీ కంపెనీలనే రాష్ట్రప్రభుత్వం కోరుతుందని ఒక మంత్రి చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఇవన్నీ ప్రజలను మభ్య పుచ్చి గందరగోళానికి గురిచేసేవేనని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం దాగుడు మూతలు మాని తక్షణమే అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రత్యేక హోదా మౌఖిక హామీయే

రాతపూర్వకంగా ఇవ్వలేదు • హైకోర్టుకు తెలిపిన కేంద్రం

కోర్టులు జోక్యం చేసుకోవడానికి వీల్లేదని వాదన

ప్రజాశక్తి - అమరావతి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని రాతపూర్వక హామీ ఇవ్వలేదని, అందువల్ల కోర్టులు జోక్యం చేసుకోవడానికి వీలు లేదని కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది.

పార్లమెంట్‌లో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ పిల్ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ప్రత్యేకహోదాపై మౌఖికంగానే హామీ ఇచ్చామని, రాతపూర్వకంగా లేనప్పుడు కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయని కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పసల పొన్నారావు ప్రశ్నించారు. పార్లమెంట్ హామీలపై కోర్టులు విచారణ చేయడానికి వీల్లేదన్నారు. దీంతో జస్టిస్ గుహనాథన్ నరేందర్, జస్టిస్ తూట చంద్ర ధనశేఖర్ డివిజన్ బెంచ్ రాతపూర్వకంగా హామీ లేనప్పుడు తాము ఎలా జోక్యం చేసుకుంటామని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ప్రత్యేక హోదా అంశం రెండు ప్రభుత్వాల పరిధిలోని విషయమని చెప్పింది. ప్రభుత్వాలు ఏం చేయాలో కోర్టులు చెప్పలేవని తెలిపింది. ప్రత్యేక హోదా ఇవ్వకపోతే ఎవరు నష్టపోతారో చెప్పాలని పిటిషనర్‌ను ప్రశ్నించింది.

దీనిపై అఫిడవిట్ వేయాలని ఆదేశించింది. విచారణను డిసెంబర్ 11కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక హోదా లేకపోవడంతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయిందని పాల్ చెప్పారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ అప్పులు చేయని రాష్ట్రం ఎక్కడ ఉందో చెప్పాలని ప్రశ్నించింది.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 'ఈగిల్'

- హోంమంత్రి అనిత

2



వెబ్‌సైట్‌లో డిఎస్సీ సిలబస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో డిఎస్సి సిలబస్‌ను వెబ్‌సైట్‌లో ఉంచినట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. డిఎస్సి పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు సిల బస్‌ను apdsc2024.apcfss.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

కాగా డిఎస్సి పరీక్ష రాసే మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బిసి-సి), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ తదితరులకు ఉచిత శిక్షణ తరగతుల నిర్వహణకు అర్హులైన సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు చెప్పారు.

జెజెఎంకి అదనపు నిధులు ఇవ్వండి

- మోడీకి డిప్యూటీ సిఎం వినతి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పథకానికి అదనపు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరారు. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని పార్లమెంట్‌లోని ఆయన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలుసుకుని రాష్ట్రంలో తాగు నీటి పథకాలకు తోడ్పాటు నివ్వాలని కోరారు. దేశంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగు నీరు ఇవ్వాలనే బలమైన సంకల్పంతో రూపొందించిన జెజెఎం పథకం లక్ష్యాలను రాష్ట్రంలో గత ప్రభుత్వం గాలికొది లేసిందని, కేంద్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జెజెఎం ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జెజెఎం కింద కేంద్ర ప్రభుత్వం రూ.23 వేల కోట్లను కేటాయిస్తే, దానిలో కేవలం రూ.2 వేల కోట్లను మాత్రమే గత ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. ఖర్చు చేసిన నిధులతో జరిపించిన పనులు కూడా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా, నాసిరకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన పథకం పనులను తగిన విధంగా ఉపయోగించుకొని, జెజెఎం ఆశయాలకు అనుగుణంగా కొత్తగా పనుల్ని మొదలుపెట్టేందుకు సంపూర్ణ డిపిఆర్‌ను తయారు చేసిందని తెలిపారు. పథకం కింద గ్రామీణ ప్రజలందరికీ 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా, ఎలా ముందుకు వెళ్లాలనే పూర్తి ప్రణాళికతో దీన్ని రూపొందించామని పేర్కొన్నారు. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన అదనపు నిధులను కేంద్రం సానుకూల దృక్పథంతో మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య లేకుండా చూడాలనేది తమ ఆశయమన్నారు.

ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం మేలు

ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని వలన అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ-వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కలిసి ఆయన ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న మిగతా 7లో

ఏం జరగలే..

- ప్రణయ్‌రాయ్, రాధికారాయ్‌లపై కేసును క్లోజ్ చేసిన సిబిఐ
- ముగింపు నివేదికలో ఇద్దరికీ క్లీన్‌చిట్

న్యూఢిల్లీ : 2017లో అప్పటి ఎన్‌డిటివి డైరెక్టర్లు ప్రణయ్‌రాయ్, రాధిక రాయ్‌లపై నమోదు చేసిన అవినీతి, ఫ్రాడ్ కేసును సిబిఐ తాజాగా మూసేసింది. 2008-2009లో ఐసిఐసిఐ బ్యాంకు అందించిన రూ.375 కోట్ల రుణం విషయంలో అవినీతి, కుట్ర, అవకతవకలున్నాయంటూ సిబిఐ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఐసిఐసిఐ బ్యాంకుకు ఉద్దేశపూర్వకంగా రూ.48 కోట్లకు పైగా నష్టానికి కారకులయ్యారని ప్రణయ్‌రాయ్, రాధికారాయ్‌లపై అభియోగాలు కూడా మోపింది. తాజాగా ఇద్దరిపై నమోదు చేసిన అన్ని అభియోగాల నుంచి వారికి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన సిబిఐ ముగింపు నివేదికను ఒక వార్త సంస్థ సంపాదించింది. ఈ నివేదిక ప్రకారం ఈ కేసులో ఎలాంటి నేరపూరిత కుట్ర కానీ, ఏ ప్రభుత్వాధికారి లేదా ఐసిఐసిఐ బ్యాంకు ఆఫీసర్లు అధికారాన్ని దుర్వినియోగపర్చినట్టు కానీ లేదని సిబిఐ పేర్కొంది. ఐసిఐసిఐ, ఎన్‌డిటివి మధ్య లావాదేవీల్లో ఎలాంటి మిగతా 7లో

మంగళగిరిలో డ్రైవింగ్ స్టిమ్యులేటర్ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అత్యాధునిక డ్రైవింగ్ శిక్షణ అందించేందుకు గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ స్టిమ్యులేటర్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది. మంగళగిరి ఆరవ బెటాలియన్ పోలీస్ ట్రాన్స్‌పోర్టు ఆర్గనైజేషన్ (పిటిఓ)లో నెలకొల్పిన ఈ సెంటర్‌ను బుధవారం రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ప్రారంభించారు. ఈ స్టిమ్యులేటర్ సెంటర్‌లో ఉండే ప్రత్యేక క్యాబిన్‌లో వాస్తవిక డ్రైవింగ్ వాతావరణం సృష్టించి శిక్షణ ఇస్తారు. కొండలు, మంచు, వర్షం వంటి దృశ్యాలను కృత్రిమంగా చూపిస్తూ అధునాతన శిక్షణ ఇచ్చేందుకు ఈ కేంద్రం ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఐజిపి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో భార్యను కడతేర్చిన భర్త

- పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన నిందితుడు

ప్రజాశక్తి-లేపాక్షి

అనుమానం పెనుభూతమై కట్టుకున్న భార్యను భర్త కడతేర్చాడు. నిద్రిస్తున్న భార్య గొంతుకోసి హత్య చేశాడు. అనంతరం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. సంచలనం రేపిన ఈ ఘటన శ్రీసత్యసాయి జిల్లా లేపాక్షి మండలం కొండరు గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... లేపాక్షికి చెందిన శేఖర్‌కు అదే మండలం కొండూరు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ (32)తో 11 ఏళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి తొమ్మిదేళ్ల హేమంత్, ఆరేళ్ల జస్వంత్ కుమారులు ఉన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈశ్వరమ్మపై అనుమానంతో భార్యతో గొడవపడేవాడు. వారి వివాదాలు అధికమవ్వడంతో ఈశ్వరమ్మ తండ్రి తిప్పన్న కుమార్తెను కొండూరులోని పుట్టింటికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం శేఖర్ కొండూరు గ్రామానికి వెళ్లి భార్యను ఇంటికి తీసుకెళ్తానని చెప్పి వారింట్లోనే రాత్రి ఉన్నాడు. అందరూ నిద్రించిన తర్వాత చురకత్తితో ఈశ్వరమ్మ గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం లేపాక్షి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

జగన్ చర్యలతో ప్రజలపై పెనుభారం

- ఆనం వెంకట రమణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చర్యలతో రాష్ట్ర ప్రజలపై పెనుభారం పడుతుందని ఆనం ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చైర్మన్ వెంకట రమణారెడ్డి అన్నారు. విద్యుత్ కొనుగోలులో అదాని సంస్థ నుంచి జగన్‌కు రూ.1750 కోట్ల లంచం ముట్టిందని అమెరికాలోని ఎఫ్‌బిఐ తేల్చిందని అన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ వద్ద ఉన్న 9 వేల మెగావాట్ల సోలార్ పవర్ కొనాలని ఇతర రాష్ట్రప్రభుత్వాలను సెకి కోరినా తిరస్కరించాయని చెప్పారు. జగన్ మాత్రం మార్కెట్ ధర కంటే అధికంగా కొన్నారని విమర్శించారు. అమెరికాలో ఈ కేసులో ఏడాదిలోపు జడ్జిమెంట్ వస్తుందని చెప్పారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అనంతపురంలో మెడికల్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - అనంతపురం

వీరరోహిత్ (ఫైల్ ఫొటో)

'నా చావుకు ఎవ్వరూ బాధ్యులు కాదు...ఒత్తిడి నుంచి బయటపడలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాసి మెడికల్ విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అనంతపురం మెడికల్ కళాశాలలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన గిద్దలూరు వీర రోహిత్ (22) అనంతపురం నగరంలోని మెడికల్ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్నారు. కుటుంబ సభ్యులు ఫోను చేసినా స్పందించకపోవడంతో అదే కళాశాలలోని తమ సమీప బంధువు విద్యార్థికి సమాచారం తెలపడంతో అతను హాస్టల్ గదికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ రోహిత్ కనిపించారు.

ఆస్పత్రి క్యాజువాలిటీకి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు నిర్ధారించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని హాస్టల్ గదిని పరిశీలించగా సూసైడ్ నోట్ లభించింది. తన చావుకు ఎవరూ బాధ్యులు కాదు.. ఒత్తిడి నుంచి బయటపడలేక చనిపోయినట్టు ఆ లేఖలో రాసి ఉందని పోలీసులు తెలిపారు.

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 'ఈగిల్'

- హోంమంత్రి అనిత

మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత , వేదికపై లోకేష్ తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్సుకు 'ఈగల్' పేరును నిర్ణయించినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. సచివాలయంలో బుధవారం జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం మోపేలా ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలను చైతన్య పరిచి డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. 'మహాసంకల్పం' పేరుతో అవగాహన సదస్సుల నిర్వహణకు కసరత్తు జరుగుతోందన్నారు. అలాగే సమాచార, ప్రజా సంబంధాల శాఖ (ఐ అండ్ పిఆర్), ఏపి డ్రోన్ కార్పోరేషన్ భాగస్వామ్యంతో ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. 'ఈగల్ 1972' టోల్ ఫ్రీ నంబరును త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారని తెలిపారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ కోసం జిపిఎస్, ఆర్ఎఫ్ఐడి, ట్రాకింగ్ సిస్టం, ఎఐ ఆధారిత సిసి నిఘా, ఫేషియల్ రికగ్నైజేషన్, ప్రొఫైలింగ్, సోషల్ మీడియా మానిటరింగ్, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటిలిజెన్స్, ఐటి టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. పోలీస్, జిఎడి, వైద్య, అటవి శాఖ, జిల్లాల్లోని అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గంజాయి, డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు. విద్య, మున్సిపల్, రవాణా, యువజన, గిరిజన శాఖల సహకారం కూడా తీసుకుంటామన్నారు.

రాబోయే ఆరు నెలల్లో గంజాయిని అంతమొందించే దిశగా అన్ని మార్గాలపైనా దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, స్త్రీశిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సంధ్యారాణి, ఎక్సైజ్, మైనింగ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయండి

- ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమకు చెల్లించాల్సిన పాత ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. విజయవాడలో జరిగిన సర్వసభ్య సమావేశంలో బుధవారం ఈ మేరకు తీర్మానం చేసింది. ప్రస్తుత విద్యా సంవత్సరం(2024-25) ఫీజులు విడుదల చేసేందుకు గానూ ఒక నిర్ణీత కాలమాన పట్టికను విడుదల చేయాలని కోరింది. సెమిస్టర్ల ఫీజును విద్యాసంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఆరంభంలోనే విడుదల చేసేలా చూడాలని కోరింది. కొత్త ప్రభుత్వ ప్రభుత్వ ఐటి విధానం ప్రకారం యువతకు 20లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వానికి సహకరించేందుకు ఇంజనీరింగ్ కళాశాలలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగించాలి

- ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువును పొడిగించాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ కోరింది. రాష్ట్రంలో 11 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే పరీక్ష ఫీజు చెల్లింపు గడువు ఈ నెల 21తో ముగిసిందని, కానీ సర్వర్ ఇబ్బందులు తదితర సాంకేతిక కారణాల వల్ల అనేక మంది విద్యార్థులు ఫీజు చెల్లించలేకపోయారని తెలిపారు. గడువు ముగిసిన కారణంగా రూ.వెయ్యి చొప్పున జరిమానా విధిస్తున్నారని, ఇది ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. ఫీజు గడువును ఈ నెల 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. నిత్యావసరాల ధరలతో ఇప్పటికే ఎనలేని భారాలు మోస్తున్న పేదలు ఇలాంటి చర్యల వల్ల విద్యకు దూరమయ్యే ప్రమాదముందని, వీటిన్నటిని దృష్టిలో పెట్టుకొని ఫీజు చెల్లింపు గడువును పొడిగించాలని కోరారు. ఆ తర్వాత కూడా ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే ఆ మేరకు ఇంటర్మీడియట్ బోర్డు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

వ్యక్తిగత సెలవులపై పరిమితులు వద్దు

- తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల సెలవులపై విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో, మండలంలోని సిబ్బందిలో 7-10 శాతం మాత్రమే వాడుకోవాలని షరతులు విధించడం సరికాదని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం తెలిపింది. అత్యవసర, ఆరోగ్యకారణాలతో ఉపాధ్యాయులు సిఎల్, ఎస్‌సిఎల్‌ఎస్‌లు వినియోగించుకోవడంపై ఆంక్షలు విధించడం సమంజం కాదని ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మన్నం శ్రీనివాస్, రామశెట్టి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల సమయాల పెంపు, రెసిడెన్షియల్ పద్ధతి శిక్షణ వంటి ప్రయోగాలతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టొదని కోరారు.

అదానీ ముడుపులపై విచారణ చేపట్టాలి

- గవర్నర్‌కు షర్మిల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అదానీ గ్రూపు సంస్థల ముడుపుల అంశంపై వెంటనే విచారణ చేపట్టాలని ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకూ ఈ విషయంలో సిఎం చంద్రబాబు అదానీ పేరు ఉచ్చరించేందుకు కూడా సాహసించడం లేదని విమర్శించారు. అదానీ, మాజీ సిఎం జగన్ మధ్య వెలుగులోకి వచ్చిన ముడుపుల వ్యవహారంపై విచారణ నిర్వహించాల్సిందిగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కోరారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్‌ను కలిసి ఆమె ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ కుంభకోణంపై జెపిసి నియమించాలని కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు

గవర్నర్ అబ్దుల్ నజీర్ కలిసి వినతి పత్రం అందజేస్తున్న షర్మిల

కోరుతుంటే, చంద్రబాబు మౌనం వహిస్తున్నారని చెప్పారు. బిజెపితో ఉన్న సంబంధాల వల్లే ఈ వ్యవహారంపై సిఎం విచారణకు ఆదేశించడం లేదన్నారు. అదానీ సంస్థతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వాటాను విక్రయించడంలో జరిగిన అవకతవకలపై కూడా విచారణ చేపట్టాలని కోరారు. రూ.9 వేల కోట్ల విలువ చేసే వాటాను కేవలం రూ.640 కోట్లకే అదానీకి విక్రయించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనేది ప్రజలకు వివరించాలని కోరారు. మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని బ్లాంక్ చెక్కులా అదానీకి రాసిచ్చేశారన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో నాయకులు ఆమంచి కృష్ణమోహన్, మస్తాన్‌వలీ తదితరులు ఉన్నారు.

కమీషన్లు అడిగితే అధికారుల దృష్టికి తేవాలి

- ఎస్ఎల్‌బిసి సీనియర్ మేనేజరు గౌతమ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వయం సహాయక గ్రూపుల సభ్యులకు అవసరమైన రుణాలివ్వడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని ఎస్ఎల్‌బిసి సీనియర్ మేనేజరు గౌతమ్ పేర్కొన్నారు. రుణాల మంజూరుకు ఎవరికీ ఎలాంటి కమీషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని ఎవరైనా కమీషన్లు అడిగితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. వడ్డేశ్వరంలో బుధవారం స్వయం సహాయక రాష్ట్ర సమన్వయ కమిటీ సిహెచ్ రమణి అధ్యక్షతన జరిగింది. సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు గురించి చర్చిస్తామని ఆయన చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా రుణాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టే పద్ధతులను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు గౌతమ్ తెలిపారు. లోన్ సమయంలో బలవంతపు ఇన్స్యూరెన్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వత్తిడి తేవడం సబబు కాదన్నారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల్లో కోట్లాదిరూపాయల అవినీతి జరుగుతోందన్నారు. అవినీతిలో భాగస్వామ్యులవుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. అంతర్గత రుణాలను ఉపయోగించుకుని మినీ బ్యాంక్ మాదిరిగా నిర్వహించుకునేందుకు నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. రుణాల మంజూరు సందర్భంగా రూ.20 లక్షల వరకు లోన్లు మంజూరు చేయడం మాత్రం సరిపోదని వారికి ప్రాసెసింగ్ చార్జీలు మొత్తం రద్దు చేయాలన్నారు. డ్వాక్రా ద్వారా ఆర్థిక సామాజిక చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. పొదుపు సొమ్మునుంచి ఇంటర్నల్ లెండింగ్ ద్వారా వడ్డీ దోపిడీ నుంచి బయటపడవచ్చన్నారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ మహిళలు పురోగతి సాధించాలంటే డ్వాక్రా మహిళలంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న హింస, మద్యం, గంజాయి సమస్యలపై కూడా ఆలోచనలు కలబోసుకుని కలిసి పనిచేద్దామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా "రీటా నేర్పిన పాఠం" పుస్తకాన్ని గౌతమ్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసకుమారి, ఐద్వా రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ శ్రీదేవి, పూర్ణ, వై.సత్యవతి, పద్మ పాల్గొన్నారు.

సాస్కి ద్వారా రూ.113 కోట్లు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అఖండ గోదావరి, గండికోట అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ పథకం 'సాస్కి' ద్వారా రూ.113.75 కోట్లు విడుదల అయ్యాయని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఆర్థిక శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం తరపున సంబంధిత ప్రాజెక్టుల డిపిఆర్‌లను కేంద్రానికి సమర్పించామని తెలిపారు.

విజయపాల్‌కు రిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో అరెస్టు అయిన సిఐడి మాజీ అదనపు ఎస్‌పి విజయపాల్‌ను ఒంగోలు పోలీసులు గుంటూరు ఐదవ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో బుధవారం హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజులు రిమాండ్ విధించింది. ఈ కేసులో అనేక కుట్రకోణాలు ఉన్నాయని, అందువల్ల విజయపాల్‌ను విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ప్రకాశం జిల్లా పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

సజ్జల బార్గవ్‌రెడ్డి బెయిల్ పిటిషన్ వాయిదా

ప్రజాశక్తి, అమరావతి

సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్‌లు పెట్టించారంటూ దాఖలైన కేసుల్లో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇంఛార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి పిటిషన్ విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై బుధవారం వాదనలు జరిగాయి. సీనియర్ లాయర్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ, నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పిటిషనర్‌పే వేర్వేరు పీఎస్‌ల్లో వివిధ కేసుల్లో నిందితుడిగా చేర్చడం అన్యాయమన్నారు. బీఎన్ఎస్ చట్టం అమలులోకి రాకముందు నాటి ఘటనలపై కేసు నమోదు చెల్లదన్నారు.బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111ను పోలీసులు దుర్వినియోగం చేశారన్నారు. తదుపరి విచారణ ఈ నెల 29న జరుపుతామని జస్టిస్ వీఆర్‌కే కపాసాగర్ ప్రకటించారు.

విద్యుత్తు కొనుగోళ్లలో అవినీతి లేదు : వైసిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో జరిగిన సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో అవినీతి చోటు చేసుకోలేదని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి అన్నారు. టిడిపి డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా బురద జల్లే యత్నం చేస్తోందని చెప్పారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడారు. రాయలసీమ ఫ్లైయాష్‌ను సొమ్ము చేసుకునేందుకు కడప, అనంతపురానికి చెందిన కూటమి ఎమ్మెల్యేలు ఘర్షణ పడుతున్నారని, ఈ అంశం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే టిడిపి తప్పుడు ఆరోపణలు చేస్తోందన్నారు. టిడిపి నేత ఆనం వెంకట రమణారెడ్డి వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ఖండించారు. మాజీ సిఎస్ అజెయ్ కల్లాం, మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఆనం మాట్లాడారని తప్పుబట్టారు.

నిజానికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో యూనిట్ రూ.4.99 నుంచి 5.99 వరకూ కొనుగోలు చేసేలా 36 ఒప్పందాలు చేసుకున్నట్లు చెప్పారు. దీని వల్ల ప్రజలపై రూ.1.13 కోట్ల భారం పడిందన్నారు. జగన్ హయాంలో యూనిట్ రూ.2.49లకే కొనుగోలు చేశారని, దీని వల్ల ఏటా రూ.3,700 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. అదానీ సంస్థతో ప్రభుత్వం ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదని, కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతోనే ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు.

తప్పుడు కేసులకు బయపడేది లేదు: చెవిరెడ్డి

తిరుపతి పోలీసులు తనపై నమోదు చేసిన తప్పుడు కేసులపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నానని వైఎస్ఆర్‌సిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. తన ప్రతిష్టకు భంగం కలిగించేలా ఫోక్సో, ఎస్సి, ఎస్టి, ఐటి యాక్టులతో 11 సెక్షన్లతో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని ఎల్లమందలో బాలికపై జరిగిన దాడి ఘటనపై ఎక్కడా తాను మీడియాతో మాట్లాడలేదన్నారు. తలకోన ప్రాంతంలో ఆసుపత్రికి వెళ్లి బాలికకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మారిటైం హబ్‌గా రాష్ట్రం

- చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రాన్ని మారిటైం హబ్‌గా తీర్చిదిద్ది, సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో బుధవారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని 1053 కిలోమీటర్ల పొడవైన తీరప్రాంతానికి వర్తించేలా ప్రపంచస్థాయి మారిటైం పాలసీని రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థిక వృద్ధి సాధించడమే రాష్ట్ర విజన్‌గా ఆయన చెప్పారు. పోర్టు డెవలప్‌మెంట్, అనుబంధ ప్రాంతాల అభివృద్ధి, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు వంటి నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు పాలసీలో పొందుపరచాలని అన్నారు.

హై కెపాసిటీ పోర్టుల అభివృద్ధిపై దృష్టిపెట్టాలని, ఫిషింగ్ హార్బర్‌లు, పోర్టుల అభివృద్ధికోసం పి4 విధానాన్ని ప్రోత్సాహించాలని చెప్పారు. రాష్ట్రంలో నౌకా నిర్మాణం, ఓడల మరమ్మతుల పరిశ్రమలు నెలకొల్పేలా గ్లోబల్ స్థాయి సంస్థలను ఆకర్షించాలన్నారు. అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయాలని చెప్పారు.

త్వరలో సాగునీటి, సహకార ఎన్నికలు చంద్రబాబు వెల్లడి

రాష్ట్రంలో త్వరలో సాగునీటి, సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. . పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో బుధవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కూడా టిడిపి కూటమి అభ్యర్థులే గెలుపొందేలా కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఇప్పటికే 52.45 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని ఆయన చప్పారు. ఇంత స్వల్ప కాలంలోనే ఇంతమంది చేరడం ఒక చర్త్రిర అని అన్నారు. గత ఎన్నికల పోలింగ్‌లో రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు మొదటి పది స్థానాల్లో నిలిచాయని అక్కడి నాయకత్వాన్ని అభినందించారు. సభ్యత్వాల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళ్తున్నారని మంత్రి లోకేష్‌ను అభినందించారు. తొలిసారిగా రూ.1లక్షతో తీసుకొచ్చిన శాశ్వత సభ్యత్వ విధానానికి కూడా అనూహ్యమైన స్పందన వస్తోందని చెప్పారు. గత ఐదేళ్లల్లో విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారని, త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి వీటిని పరిష్కరిస్తామన్నారు. రోడ్ల మరమ్మతులకు రూ.1400కోట్లు మంజూరు చేశామని, సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తామని తెలిపారు.

8 నుండి సాగునీటి సంఘాల ఎన్నికలు

- పోలవరం పనుల పురోగతిపై వైబ్‌సైట్
- జలవనరుల సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా డిసంబర్ ఎనిమిదవ తేది నుండి సాగునీటి సంఘాల ఎన్నికలు జరగనున్నాయనిరాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. సచివాలయంలో బుధవారం జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ ఐదవ తేది నుండి సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. దీనిని ప్రశాంతంగా నిర్వహించాలని, ఆ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం సాగునీటి సంఘాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పనులకు సంబంధించి ఏ రోజు ఎంత పని జరిగిందనే వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేకంగా వెబ్‌సైట్ రూపొందించి పనుల వివరాలు అందులో నమోదు చేయాలని. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు మొదలు పెట్టడానికి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనే అంశంపై అధికారులతో మంత్రి చర్చించారు. ప్రాజెక్టులో కుడి ఎడమ కాలువలను కలిపే సొరంగాల నిర్మాణాల్లో మిగిలిన తవ్వకం పనులు, అదే విధంగా లైనింగ్ పనులను వెంటనే మొదలు పెట్టి నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎడమ కాలువలకు సంబంధించి మిగిలిన పనులను పూర్తి చేయడానికి ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని వెంటనే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఆదేశించారు. డిసెంబరు మొదటి వారంలో సిఎం చంద్రబాబునాయుడు పోలవరం పర్యటన ఉంటుందని ఆ సందర్భంగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణం, ఇసిఆర్ఎఫ్ డ్యామ్ పనులకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదల చేస్తారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. భూ సేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందించాల్సిన నష్టపరిహారానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు హంద్రీ-నీవా, వెలిగొండ, చింతలపూడి, గోదావరి,పెన్నా నదుల అనుసంధానం,బుడమేరు, ఐడిసి రిపేర్ల ఇరిగేషన్‌లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు గోదావరి డెల్టా డిపిఆర్‌లపై సంబంధిత అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, కడ కమిషనరు రామ్‌సుందర్‌రెడ్డి , ఇఎన్‌సి ఎం. వెంకటేశ్వరరావు, పోలవరం సిఇ నరసింహమూర్తితో పాటు పలు ప్రాజెక్టుల సిఇలు, ఎస్ఇలు, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కడపలో ఫ్లైయాష్ ఫైట్ !

- బిజెపి ఎమ్మెల్యే ఆది వర్సెస్ మాజీ ఎమ్మెల్యే జెసి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం ఎర్రగుంట్ల మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్‌లోని ఫ్లైయాష్ తరలింపు వ్యవహారంపై హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బిజెపి ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి మధ్య నువ్వానేనా అనే రీతిలో ఉద్రిక్తత నెలకొంది. మంగళ, బుధవారాల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం కడప, అనంతపురం సరిహద్దు ప్రాంతమైన కొండాపురం మండలం సుగమంచిపల్లి రహదారి దగ్గర భారీగా పోలీసులను మోహరించింది. అటువైపు నుంచి ఎవరూ రాకుండా, ఆర్‌టిపిపికి చెందిన ప్రవేశ ద్వారం దగ్గర కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంది. సంఘటన పూర్వాపరాలను పరిశీలిస్తే..20 ఏళ్ల కిందటి నుంచి ఐదారుగురు స్థానిక నాయకులకు బూడిదను తరలించుకునే అవకాశాన్ని ఆర్‌టిపిపి కల్పించింది. సిమెంట్ కంపెనీలు రూ.25 నుంచి రూ.30 చొప్పున టన్నుకు నిర్వాహకులకు చెల్లించి తీసుకెళ్లాల్సి ఉంటుంది. వీరందరూ ఆరు, ఏడు లోడింగ్ యంత్రాల సహాయంతో కడప, అనంతపురం జిల్లాకు చెందిన సిమెంట్ కంపెనీలు, బ్రిక్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రతి రోజూ 200 లారీలు తరలించి సొమ్ము చేసుకునేవారు. కడప జిల్లా సిమెంటు పరిశ్రమలతోపాటు అనంతపురం జిల్లాకు చెందిన అల్ట్రాటెక్, ఎసిసి సిమెంట్ పరిశ్రమలకు తరలించేవారు. సదరు సిమెంట్ పరిశ్రమలు ట్రాన్స్‌పోర్టర్లకు సుమారు రూ.80 లక్షలు బకాయి పెండింగ్‌లో ఉన్నట్లు, సదరు కంపెనీలు ట్రాన్స్‌పోర్టర్ల ద్వారా చెల్లింపులు చేసినట్లు సమాచారం. ట్రాన్స్‌పోర్టర్లు లోడింగ్ నిర్వాహకులకు బకాయి చెల్లించకపోవడంతో సమస్య నెలకొన్నట్లు తెలుస్తోంది.

దీంతో లోడింగ్‌ను ఆపేశారు. స్థానిక ఆర్‌టిపిపి నుంచి ఇతరులు బూడిదను తీసుకెళ్లడం ఏమిటని, తామే లారీలతో సిమెంట్ కంపెనీలకు సరఫరా చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి చెప్పడంతో వ్యవహారం రచ్చకెక్కినట్లు తెలుస్తోంది. ఈ నెల 15 నుంచి చర్చలు నడిచినప్పటికీ కొలిక్కి రాకపోవడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. జెసి ప్రభాకర్‌రెడ్డికి చెందిన ఏడు ట్రాన్స్‌పోర్టు లారీలను గేటు దగ్గర నిలిపేయడం అగ్నికి ఆజ్యం పోసినట్టైయింది. స్థానిక బిజెపి ఎమ్మెల్యే ఆది చర్యకు ప్రతిచర్యగా తాడిపత్రి ప్రాంతాల నుంచి జమ్మలమడుగు ప్రాంతాలకు వస్తున్న ఇసుక లారీలను నిలిపేయడంతో వివాదం ముదిరింది. ఆర్‌టిపిపికి వస్తానని కడప ఎస్‌పికి జెసి లేఖ రాయడంతో మంగళ, బుధవారం ఎర్రగుంట్ల, కొండాపురం ప్రాంతాల్లో పోలీసులను భారీగా మోహరించారు. 144 సెక్షన్ అమలు చేశారు. ఎమ్మెల్యే ఆది, జెసి వ్యవహారం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వెళ్లినట్లు సమాచారం. పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిసింది. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎదుట ఇరుగ్రూపులు చర్చలకు కూర్చున్నట్లు సమాచారం.

అదానీ గంగవరం పోర్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

- విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గాజువాక (విశాఖపట్నం)

అదానీ గంగవరం పోర్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అప్పజెప్పాలని విశాఖపట్నం గాజువాకలోని పెదగంట్యాడ జంక్షన్‌లో సిపిఎం ఆధ్వర్యాన బుధవారం ధర్నా చేశారు. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ అదానీ పోర్టు బిల్ట్ ఆపరేటర్ (ట్రాన్స్‌పోర్ట్ పద్ధతిలో నిర్మాణం చేపట్టారని, దాని నిర్మాణం కోసం 3000 ఎకరాల భూమిని తీసుకున్నారని తెలిపారు. ఈ నిర్మాణం వల్ల మత్స్యకారులకు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఆ మూడు వేల ఎకరాల్లో వెయ్యి ఎకరాలు భూమి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు చెందిందని పేర్కొన్నారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటా ఉండేదని, 2033 వరకు ఒప్పందం ఉంటుండగానే గత వైసిపి ప్రభుత్వం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కలిపి అదానీకి విక్రయించేశాయని తెలిపారు. ఈ పోర్టును రాష్ట్ర ప్రభుతం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్నసిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అదానీ పక్కలో బల్లెంలా తయారయ్యారని అన్నారు. ఇటీవల పోర్టులో జరిగిన సమ్మెలో కావాలనే యాజమాన్యం కాలయాపన చేయడం వల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ. మూడు వేల కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. అదానీ కుట్ర వల్ల ఈ నష్టాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ పోర్టుకు వచ్చే విశాఖ స్టీల్‌ప్లాంట్ ముడి సరుకును దిగుమతి ఛార్జీలు విపరీతంగా పెంచేసి నష్టం కలిగిస్తున్నారన్నారు. సోలార్ విద్యుత్తు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని, అదానీ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఆ భూమిని రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నందున జగన్‌ను, అదానిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరారు. ఈ ధర్నాలో సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, సిపిఎం నాయకులు నమ్మి రమణ, జి శ్రీనివాసరావు, కణితి అప్పలరాజు, కొవిరి అప్పలరాజు, బైరెడ్డి గుర్రప్ప, ఎన్ రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్ని కేసులు పెట్టినా భయపడను : చెవిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాజకీయ కక్షతో టిడిపి కూటమి ప్రభుత్వం తనపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదని, ధైర్యంగా ఎదుర్కొంటానని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా వీడియో రిలీజ్ చేశారు. తాను పదేళ్లుగా చంద్రగిరి ఎమ్మెల్యేగా ఉండడం వల్ల బాధ్యతగా స్పందించానని, మాజీ సిఎం జగనన్నతో నడుస్తున్నందుకే తనపై కుట్రపూరితంగా 11 సెక్షన్లతో కేసులు పెట్టారని విమర్శించారు. దళిత ఆడబిడ్డకు అండగా నిలబడినందుకు కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.

హిజ్రా లీడర్ దారుణ హత్య

ప్రజాశక్తి-కొడవలూరు, మంగళం

నెల్లూరు జిల్లా హిజ్రా నాయకురాలు హాసినిని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి హత్య చేశారు. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, పార్లపల్లి మహాలక్ష్మమ్మ దేవాలయాన్ని దర్శించుకుని కారులో ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో కొడవలూరు మండలం, టపాతోపు అండర్ బ్రిడ్జి కింద రాగానే గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి కత్తులతో ఆమెపై దాడి చేశారు. తోటి వారు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. పోస్టుమార్టం అనంతరం తిరుపతి జిల్లా మంగళం గ్రామపంచాయతీ శ్మశాన వాటికలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు, టిడిపి, జనసేన నాయకులు నివాళులర్పించారు. చిత్తూరు, నెల్లూరు జిల్లా హిజ్రాలపై హాసిని ఆధిపత్యం చలాయిస్తుండడంతో ఇది గిట్టని వారే హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కొడవలూరు పోలీసులు తెలిపారు.

ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
అమ్మకం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు
(లిక్విడేషన్‌లో)
నమోదిత కార్యాలయం: నెం.45, ఫస్ట్ మెయిన్ రోడ్, గాంధీ నగర్, అడయార్, చెన్నై, తమిళనాడు-600 020

CIN: U51420TN2004PTC052776
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 కింద అమ్మకం)

ఫ్రీవరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) ('కార్పొరేట్ రుణగ్రహీత') అమ్మకం కోసం బిడ్‌లను ఆహ్వానించడం కోసం దీని ద్వారా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది, ఇది కార్పొరేట్ యొక్క లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన కింది చరా మరియు స్థిరాస్తులకు సంబంధించి గోయిన్ కన్సర్న్ లేదా విక్రయం ఇ-వేలం ద్వారా కార్పొరేట్ డెటార్ ద్వారా "ఎక్కడ ఎలా వాన్నది మరియు అక్కక అలాగే మరియు రికోర్స్ లేకుండా ప్రాతిపదికన నిర్వహించబడును. . ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ నేషనల్ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్) (వెబ్‌సైట్: https://nbid.nesl.co.in/app/login) ద్వారా దిగువ సంతకందారు ద్వారా విక్రయం జరుగుతుంది.

2వ ఇ-వేలం తేదీ మరియు సమయం:	సోమవారం, 30 డిసెంబర్, 2024, లాట్ 1 కోసం మ.12:00 గం.ల నుండి 2:00 వరకు లాట్ 2 కోసం మ.3:30 గం.ల నుండి సా.5:30గం.ల వరకు
నిర్ణీత బిడ్డర్ ద్వారా కెవైసి పత్రాలు, అర్హత ప్రమాణ పత్రాలు మొదలైన వాటితో సహా ఈఓఐ ని సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం:	బుధవారం, 18 డిసెంబర్, 2024 సా.5:00 గంటల వరకు
క్వాలిఫైడ్ బిడ్డర్(లు) డిక్లరేషన్ తేదీ	గురువారం, 19 డిసెంబర్, 2024 వరకు
అర్హత కలిగిన బిడ్డర్(లు) ద్వారా వేలం కిందఉన్న ఆస్తుల తనిఖీ /తగినశ్రద్ధ కోసం తేదీ మరియు సమయం	శుక్రవారం 27 డిసెంబర్, 2024 వరకు (శ్రీ.సుధాన్షు పాండే మొబైల్ నెం.9821916190కి ఒకరోజు ముందస్తు సమాచారంతో ఉ.11:00గం.ల నుండి సా.5.30 గం.ల మధ్య (ఆదివారాలు మరియు రాష్ట్ర సెలవులు మినహా).
డిక్లరేషన్ ఫారమ్‌లను మరియు ధరావత్తును (ఈఎండి) సమర్పించడానికి చివరి తేదీ	శుక్రవారం, 27 డిసెంబర్, 2024 వరకు, సా.5 గంటల వరకు.

వేలం రెండు లాట్‌లను కలిగి ఉంటుంది మరియు నిర్దేశించిన ఫార్మాట్‌లో లిక్విడేటర్ (ఆన్‌లైన్ లేదా హార్డ్ కాపీ)కి బిడ్‌లు సమర్పించబడతాయి. లాట్-1 కోసం విజయవంతమైన బిడ్డర్ లేనప్పుడు మాత్రమే లాట్-2లోని బ్లాకుల వేలం ప్రారంభమవుతుంది. పూర్తి ఇ-వేలం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతులతో పాటు బిడ్ ఫారమ్‌ప్రక్రియను వెబ్‌సైట్: https://nesl.co.in/auction-notices-under-ibc/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

క్ర. సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వ్ ధర (రూ.లక్షల్లో)	ఈఎండి (రిజర్వ్ ధరలో 5%) (రూ.లక్షల్లో)
లాట్ 1	మొత్తంగా కార్పొరేట్ రుణగ్రహీత (గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన)	5186.05	259.31

లాట్-2లోని బ్లాకుల వివరాలు

క్ర. సం.	వివరణ (ఆస్తులు)	రిజర్వ్ ధర (రూ.లక్షల్లో)	ఈఎండి (రిజర్వ్ ధరలో 5%) (రూ.లక్షల్లో)
బ్లాక్ 1	మైనింగ్ లీజు భూమి -తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలో సర్వే నెం.553లోని 1.44 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ.	337.81	16.89
బ్లాక్ 2	మైనింగ్ లీజు ల్యాండ్ క్వారీని 1.80 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్నారు ఇది, సర్వే నెం.552 మరియు 573 (18.269946ఎన్ మరియు 79.32707ఇ), కొత్తగట్టు గ్రామం,శంకరపట్నం మండలం, కరీంనగర్, తెలంగాణలో కలదు.	421.01	21.05
బ్లాక్ 3	మైనింగ్ లీజు భూమి-తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం, కొత్తగట్టు గ్రామంలోని సర్వే నెం.499పి మరియు 551లోని 3.33 హెక్టార్ల విస్తీర్ణంలో కలర్ గ్రానైట్ కోసం లీజుకు తీసుకున్న క్వారీ.	782.11	39.11
బ్లాక్ 4	మైనింగ్ లీజు భూమి- క్వారీని కలర్ గ్రానైట్ కోసం లీజుకు ఇది క్వారీలు 4.929 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి, మైనింగ్ అధికారి, బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం నుండి లీజుకు తీసుకున్ననారు, గ్రామాలు బబన్‌పూర్ (నెం.186) మరియు పితాంబ్‌పూర్ (నెం.230) సంతోష్‌పూర్ పోస్ట్, పత్రపూర్ తాసిల్, ఒడిశా జిల్లా, గంజాం జిల్లా పిన్: 760104)లో కలదు.	1310.15	65.51
బ్లాక్ 5	బాబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తాహసిల్,జిల్లా గంజాం, ఒడిషా ఖాతా నెం.159/7 మరియు వివిధ ఒడిశా రాష్ట్రానికి చెందిన ఖట్టా సంఖ్యలు (ఎసి. 6.886 డిసెంబరు.)లో ఫ్రీహోల్డ్ ల్యాండ్.	304.34	15.22
బ్లాక్ 6	చెమబరంబాక్కం గ్రామం, పూనమల్లె తాలూకా, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడులోని సర్వే నెం.184/1ఏ1లోని 2.43 ఎకరాల ఫ్రీహోల్డ్ భూమిజ	1226.00	61.30
బ్లాక్ 7	మజిగామ్ గ్రామం మౌజా, తహసిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు 119, 130, 155, 169, 181, 352 వివిధ ఖాతా నెం.లలోని భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840లోగల దు మరియు ఫ్యాక్టరీ బిల్డింగ్, ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840తో ఫ్రీహోల్డ్ భూమి.	176.14	8.81
బ్లాక్ 8	ప్లాంట్ మరియు మెషినరీ ఇక్కడ ఉంది: ఎ) కలర్ గ్రానైట్ క్వారీల కోసం క్వారీ లీజు విస్తరించింది 4.929 హెక్టార్ల విస్తీర్ణం, మైనింగ్ అధికారి నుండి లీజుకు తీసుకోబడింది, ఇది బెర్హంపూర్, ఒడిషా రాష్ట్రం బబన్‌పూర్ గ్రామాలలో (నెం.186) మరియు సంతోష్‌పూర్ పోస్ట్, పత్రాపూర్‌లోని పితాంబ్‌పూర్ (నెం.230). తాసిల్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం (పిన్: 760104) బి) బబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తహసిల్, జిల్లా గంజాం ఒడిషా ఖట్టా నం.159/7 మరియు వివిధ ఖట్టా సంఖ్యలు. (ఎసి6.886 డిసెంబరు.) ఒడిషా స్టేట్ ల్యాండ్ & ఫ్యాక్టరీ బిల్డింగ్ మజిగామ్ గ్రామం మౌజా, తహసిల్ కోసిని, జిల్లా గంజాం, బెర్హమూర్, ఒడిషా (ఎక.2.130 డిఇసి)లోని సర్వే నెం.లు 119, 130, 155, 169, 181, 352 వివిధ ఖాతా నెం.లలోని భూమి & ఫ్యాక్టరీ బిల్డింగ్ ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840లోగలదు మరియు ఫ్యాక్టరీ బిల్డింగ్, ప్లాట్ నెం.లు 149, 161, 293,295, 296, 301, 154/961, 155/962, 245/1883, 295/1811, 295/1812, 301/1840.	117.18	5.86
బ్లాక్ 9	స్టాక్ / ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లను /క్వారీలోని బ్లాక్‌లు/ రాళ్లు కలిగియున్నది ఎ) 1.44హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు సర్వే నెం.553, కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోకలదు. బి) 1.80 హెక్టార్ల మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు, సర్వేన ఎం.552 మరియు 573 (18.269946ఎన్ మరియు 79.32 707ఇ), కొత్తగట్టు గ్రామం, శంకరపట్నం మండలం, కరీంనగర్ తెలంగాణ రాష్ట్రంలో కలదు. సి) ఒక మేరకు కలర్ గ్రానైట్ కోసం క్వారీ లీజు 3.33 హెక్టార్లు సర్వే నెం.499పి మరియు 551, కొత్తగట్టు గ్రామంలో, రాష్ట్రం శంకరపట్నం మండలం, కరీంనగర్ జిల్లా, తెలంగాణలో కలదు.	414.25	20.71
బ్లాక్ 10	స్టాక్/ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/క్వారీలోని బ్లాక్‌లు/ రాళ్లు కలిగియున్నది. ఎ) కలర్ గ్రానైట్ క్వారీల కోసం క్వారీ లీజు 4.929 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి మైనింగ్ ఆఫీసర్ నుండి బెర్హంపూర్, ఒడిశా రాష్ట్రం బబన్‌పూర్ (నం. 186) మరియు పితాంబ్‌పూర్ (ననెం.230) గ్రామాలలో లీజుకు తీసుకోబడింది. సంతోష్‌పూర్‌పోస్ట్, పత్రపూర్ తాసిల్, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం(పిన్: 760104) బబన్‌పూర్ గ్రామం, పాతపూర్ తహసిల్, జిల్లా గంజాం, ఒడిషా ఖట్టా నం. 159/7 మరియు వివిధ ఖట్టా నెం.లు (ఎక 6.886 డిసెంబర్) ఒడిషా రాష్ట్రంలో కలదు.	69.09	3.45
బ్లాక్ 11	బ్లాక్ స్టాక్/ఇన్వెంటరీ (ప్రధానంగా గ్రానైట్ స్లాబ్‌లు/బ్లాకులు/రాళ్లను కలిగి ఉంటుంది) హనకడపురా గ్రామంలో, కనకపుర తాలూకా, రామనగర జిల్లా, కర్ణాటక-562117	27.97	1.40

విక్రయ వేలం నోటీసు కొరకు బిడ్డర్/లు వెబ్‌సైట్స్ https://nbid.nesl.co.in/app/login ద్వారా వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు మరియు టెండర్ డాక్యుమెంట్‌లను (ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం) సూచించవచ్చు మరియు www.ibbi.gov.inని కూడా సందర్శించవచ్చు. వారు ఇమెయిల్: araventhanse@nesl.co.in, ipsupport@nesl.co.in sankar@nesl.co.in ద్వారా సంప్రదించవచ్చు లేదా freeworldliquidation@gmail.comలో దిగువ సంతకందారునికి వారికి వ్రాయవచ్చు, సంప్రదింపు నెంబర్లు: శ్రీ అరవేంతన్ ఎస్ఇ, +91 -9384676709 లేదా శ్రీ.సుధాంశు పాండే, మొబైల్ నెం.+91-9821916190. ఈ-వేలం విక్రయ ప్రక్రియ మెమోరాండమ్‌లో నిర్దేశించిన వ్యవధిలోపు విజయవంతమైన బిడ్డర్ ద్వారా వర్తించే వడ్డీ, ఛార్జీలు లేదా పన్నులతో పాటు బిడ్ ధరను పూర్తి చేయాలి మరియు అలా చేయడంలో వైఫల్యం అతనితో సహాశిక్షాపరమైన చర్యలకు బాధ్యత వహిస్తుంది, అంతేకాకుండా డిపాజిట్ చేసిన మొత్తాలను జప్తు చేయడం మరియు అమ్మకం రద్దుచేయడం మాత్రమే పరిమితం. ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016లోని రెగ్యులేషన్ 31ఏ (1)(హెచ్) అనగా వాటాదారుల సంప్రదింపుల కమిటీతో సంప్రదించి, లిక్విడేటర్ చెల్లింపు వ్యవధిని తొంభై రోజులకు మించిన సహేతుకమైన కాలానికి పొడిగించడాన్ని పరిగణించవచ్చు. లిక్విడేటర్‌కు ఏదైనా లేదా అన్ని ఆఫర్(లు) /బిడ్‌లను ఆమోదించులేదా తిరస్కరించు లేదా ఇ-వేలాన్ని వాయిదాచేయు / మార్పుచేయు చేయు/ రద్దు చేయడానికి లేదా ఏ దశలోనైనా వేలం నుండి ఏదైనా ఆస్తి లేదా భాగాన్ని డ్రా చేయడానికి సంపూర్ణ హక్కు ఉంది. సేల్ నోటీసులోని ఏదైనా రివిజన్ https://nbid.nesl.co.in/app/login వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది, బిడ్డర్లందరూ దయచేసి వెబ్‌సైట్‌ను క్రమం తప్పకుండా సందర్శించవలసిందిగా అభ్యర్థించబడింది.

ఎంజి చంద్రశేఖరన్
లిక్విడేటర్ ఆఫ్ ఫ్రీ వరల్డ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్)
IBBI Regn.No.:No:IBBI/IPA-003/00337/2021-2022/13620
ఏఎఫ్ఏ 30.06.2025 వరకు చెల్లుతుంది
చిరునామా: ఫ్లాట్ నెం.104, టియానా, హౌస్ ఆఫ్ హిరానందని, 5/63, పాత మహాబలిపురం రోడ్ (ఓఎంఆర్), ఎగత్తూర్ గ్రామం, నవలూర్ పోస్టాఫీసు, మెరీనా మాల్ దగ్గర, చెంగల్పట్ జిల్లా, తమిళనాడు 600130

ప్రదేశం: చెన్నై
తేది: 28.11.2024

మహాసభల సందర్భంగా ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న రెడ్‌షట్ వలంటీర్లు

విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న ప్రభుత్వాలు

- ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - విజయనగరం కోట

ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కాపాడుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అదానీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. విజయనగరంలో ఎఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభల బుధవారం ప్రారంభమైంది.

రామకృష్ణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని పగడ్బందీగా అమలు చేయాలని దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య లౌకిక పార్టీలు కోరుతుంటే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడానికి మతోన్మాద శక్తులు పనిచేస్తున్నాయని విమర్శించారు. అదానీకి నరేంద్ర మోడీ, అమిత్ షా వత్తాసు పలుకుతూ ప్రభుత్వ రంగ ఆస్తులను దోచిపెడుతున్నారన్నారు. గురజాడ కళాక్షేత్రంలో ఆడిటోరియంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ రంగరాజన్, ఎఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.జాన్సన్‌బాబు, కె.శివారెడ్డి మాట్లాడారు. మత భావాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే అంశాలను పాఠ్యాంశాలలో కేంద్రప్రభుత్వం చేర్చుతోందని మండిపడ్డారు. ప్రముఖ ప్రజాకవి, తెలంగాణ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తన గేయాలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు.

శ్రీనివాస్, తెలకపల్లి రవికి గజ్జల మల్లారెడ్డి పురస్కారాలు

వైవియు వైస్‌ఛాన్సలర్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

.శ్రీనివాస్

తెలకపల్లి రవి

ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కె.శ్రీనివాస్‌కు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవికి గజ్జల మల్లారెడ్డి జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నట్లు యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రముఖ రచయిత, సాహిత్యవేత్త గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార ఎంపిక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా వీరికి పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. సమకాలీన పరిస్థితులను అర్థం చేసుకుని సమాజానికి ఉపయోగపడే రచనలు చేయడంలో కె.శ్రీనివాస్, తెలకపల్లి రవి తమదైన శైలిలో ముందున్నారని పేర్కొన్నారు. ప్రజాపక్షం వహించి సంపాదకీయాలు రాయడంలోనూ, సాహిత్య రచనలు చేయడంలోనూ వీరిరువురూ ప్రజాస్వామ్య పద్ధతులను అవలంభించారని తెలిపారు. డిసెంబర్‌లో అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

నారావారిపల్లికి చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తన సోదరుడు నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నారావారిపల్లికి బుధవారం వెళ్లారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సిఎంకు టిటిడి ఇఒ శ్యామలరావు, కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్‌పి సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ శ్రీధర్, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, కోనేటి ఆదిమూలం, ఆరణి శ్రీనివాసులు, భానుప్రకాష్ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వెంట పాటు మంత్రి నారా లోకేష్ ఉన్నారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన నారావారిపల్లికి వారు చేరుకున్నారు.

रजिस्ट्री सं.डी.एल.-33004/99 REGD. No. D. L.-33004/99

భారత రాజపత్రం

सी.जी.-डी.एल.-अ.-25112024-258885
CG-DL-E-25112024-258885

అసాధారణం

భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)

అథారిటీ ద్వారా ప్రచురించబడింది

सं.4640] नई दिल्ली, शुक्रवार, नवम्बर 22, 2024 /अग्रहायण 1, 1946
No.4640] NEW DELHI, FRIDAY, NOVEMBER 22, 2024/AGRAHAYANA 1, 1946

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ

ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 22, 2024

S.O. 5029(E).— జాతీయ జాతీయ రహదారులు చట్టం, 1956(48 ఆఫ్ 1956) (ఇందులో ఇక మీదట సదరు చట్టంగ రెఫర్ చేయబడును) లోని సెక్షన్ 3(A) (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ప్రజోపయోగార్థం కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందిన మీదట దిగువ షెడ్యులులో తెలియచేసిన భూమి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు, తిక్కవరం, చింతవరం, ఉడతవారిపాలెం, కలవకొండ & తమ్మినపట్నం గ్రామాల వద్ద చిల్లకూరు క్రాస్ రోడ్డు నుండి తూర్పు కనుపూరు వరకు కి.మీ. 0.000 నుండి కి.మీ. 23.770 మరియు తూర్పు కనుపూర్ నుండి పోర్ట్ సౌత్ గేట్ నుండి కిమీ నుండి 6-లేన్ రహదారి. 23.770 నుండి కి.మీ. 35.015 నేషనల్ హైవే-516W విస్తరించు భూమిలో నేషనల్ హైవే నిర్మించటానికి నాల్గు లైన్లు తో పేవ్ మెంటు షోల్డర్లు/ 6 లైన్లు నిర్వహణ, యాజమాన్యం మరియు నిర్వహణ కోసం భూమి అధనముగా అవసరమైనదని, సదరు భూమిని సేకరించేందుకు దీని ద్వారా ప్రకటిస్తోంది.

సదరు భూమి విషయములో ఆసక్తి గల ఏ వ్యక్తి అయిన అధికారిక గెజిట్ లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టం లోని సెక్షన్ 3 సి లోని ఉప విభాగం (1) క్రింద పైన పేర్కొన్న అవసరమైన సదరు భూమి వినియోగానికి అభ్యంతరము తెలియచేయవచ్చును. సదరు ప్రతి అభ్యంతరము సమర్థవంతమైన అధికారి అనగా కాలా & సబ్ కలెక్టర్, గూడూరు వారికి లిఖిత పూర్వకముగా తెలియచేయాలని, అందులో దానికి గల కారణాలను తెలిపిన వ్యక్తికి అవకాశం ఇవ్వబడును. మీదట తదుపరి విచారణ జరిపి సబ్ కలెక్టర్, గూడూరు వారు అవసరమని భావిస్తే అభ్యంతరాలను అనుమతిస్తారు లేదా నిరాకరిస్తారు.

సదరు చట్టం లోని సెక్షన్ 3 సి లోని ఉప విభాగము (2) క్రింద సమర్థవంతమైన అధికారి చేయబడే ఏ ఉత్తర్వు అయిన తుదిగా వుంటుంది. భూమి ప్లాన్లు మరియు ఈ ప్రకటన పరిధిలో వచ్చే ఇతర వివరాలు సబ్ కలెక్టర్, గూడూరు వారి కార్యాలయములో లభ్యమగును. వాటిని ఆసక్తి గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో చిల్లకూరు క్రాస్ రోడ్డు నుండి 35+015 తూర్పు కనుపూర్ వరకు 0+000 నుండి కి.మీ. 23+770 మరియు తూర్పు కనుపూర్ నుండి పోర్ట్ సౌత్ గేట్ వరకు కిమీ నుండి 6-లేన్ రహదారి. 23+770 నుండి కి.మీ. నుండి 4-లేన్ల రహదారిని నిర్మించడానికి NH-516W భూభాగంలో నిర్మాణాలతో లేదా లేకుండా సేకరించాల్సిన భూమి యొక్క సంక్షిప్త వివరణ.

[F. No. NHAI/Nellore/LA/Sagaramala/P-2/3A]
అభయ్ జైన్, డైరెక్టర్

District: SPSR నెల్లూరు
ప్రచురణ తేది 22.11.2024
Link :
https://drive.google.com/file/d/1R6tJW3aeTYoOvPx2PxRqtHYLkA2LfPoi/view?usp=sharing

30న కెఎల్ వర్సిటీ స్నాతకోత్సవం

- హాజరుకానున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ) :

కోనేరు లక్ష్మయ్య (కెఎల్) డీమ్డ్ యూనివర్సిటీ 14వ స్నాతకోత్సవం ఈ నెల 30న వడ్డేశ్వరంలోని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఉపకులపతి డాక్టర్ జి.పార్థసారథి వర్మ తెలిపారు. విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఈ స్నాతకోత్సవానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు గౌరవ అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు సేఫ్

ప్రజాశక్తి -నెల్లూరు

సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు బుధవారం సురక్షితంగా కృష్ణపట్నం పోర్టుకు చేరారని నెలురు జిల్లా కలెక్టరు ఒ ఆనంద్ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు వేర్వేరుగా తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. జిల్లాకు చెందిన తొమ్మిది మంది మత్స్యకారులు మూడ్రోజుల క్రితం మెకనైజడ్ బోట్‌లో వేటకు వెళ్లారు. మంగళవారం వాకాడు మండలం, దుగరాజపట్నం దగ్గర సముద్రంలో 14 కిలో మీటరల్ల దూరంలో ఇంజన్ పాడవడంతో బోటు ఆగిపోయింది. మత్స్యకారులు ఈ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా చెప్పారు. వారు కలెక్టర్‌కు సమాచారం అందించడంతో నేవీ, కోస్ట్ గార్డు, మత్స్య శాఖ అధికారులు పెద్ద పడవల సహాయంతో మత్స్యకారులను సురక్షితంగా బుధవారం ఉదయం పది గంటలకు కష్ణపట్నం చేర్చారు. ఈ సందర్భంగా సదరు మత్స్యకారులు సిహెచ్ రమేష్, కె ఏడుకొండలు, కె చిట్టిబాబు, కె తిరుపతి, వి హరి బాబు, .వై అరవండి, కె వెంకట రమణయ్య, సిహెచ్ శివాజీ, ఎ తిరుపతి తమను కాపాడిన రాష్ట్ర ప్రభుత్వానికి, నెల్లూరు, తిరుపతి జిల్లా కలెక్టర్లకు, యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 2nd Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2024-25 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 27/11/2024

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-12-2024 as shown below:

Br. Anakapalle: Door no 12-4-61, Lakshmi Narayana Towers, Pudimadaka Road, Beside Ramalayam, Anakapalle, Visakhapatnam District, Andhra Pradesh - 531 001, Ph. No. 08924-222910:- 13536400045074.

Br. Anantapur: Ganesham Enclave, Ground Floor, Old no: 18-77, TS No:1924-1&1925, Uma Nagar, Old Town, Ananthapur- 515 001 Ph- 9515301985 :- 23416400009230,23416400007903,23416400009255.

Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari-Disrict, Andhra Pradesh- 534 202, Ph: 08816 231000 :- 22796400052640,22796400059421,22796400047673,22796400053598,22796400052848,22796400053036,22796400053440,22796400060064,22796400054141,22796400033665,22796400059819,22796400054828,22796400053788,22796400059660,22796400038136,22796400047806,22796400061203,22796400038128,22796400059264,22796400054554,22796400038144,22796400044878,22796400053564.

Br. Budampadu : Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, Andhra Pradesh - 522 017 :- 22486400043969, 22486400057902, 22486400053075, 22486400042391,22486400054610, 22486400058249, 22486400054578, 22486400054586.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876400055302,16876400047937,16876400055112,16876400045378,16876400048497,16876100104384,16876400047929,16876400046293.

Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andhra Pradesh- 524 001:- 16686400042238, 16686400042261,16686400046544.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163 :- 11526400076296,11526400084423,11526400084571,11526400086774,11526400088770,11526400103645,11526400103678,11526400108164,11526400091667,11526400103330,11526400103819,11526400108537,11526400092301,11526400103306,11526400104262,11526400108982,11526400099363,11526400103298,11526400105236,11526400109097,11526400100484,11526400103140,11526400105442,11526400111630,11526400101920,11526400102712,11526400105574,11526400111895,11526400102068,11526400102704,11526400105913,11526400102175,11526400102423,11526400107463.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no.0866-24775442 :- 14606400195721,14606400198550,14606400190441,14606400188270,14606400196224,14606400179824,14606400199913,14606400159313,14606400196513,14606400198584,14606400190672,14606400189351,14606400188288,14606400198667,14606400168728,14606400199590,14606400188304,14606400189880,14606400177687,14606400194146,14606400188296,14606400210058,14606400200125,14606400209191,14606400196497,14606400198782,14606400202006,14606500029630,14606400196505,14606400198840,14606400196968,14606400196521,14606400199145,14606400196976,14606400188262,14606400199590,14606400207906.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377:- 12356400031847,12356400032233,12356400028348,12356400031995,12356400027423,12356400032001,12356400033355,12356400015626,12356400033363,12356400032738,12356400036598,12356400032746,12356400028314,12356400026342,12356400032399,12356400031987,12356400032407.

Br. Visakhapatnam / NAD : Door No. 58-1-426, S. No. 23/1D1, Shanthi Nagar, Butchirajupalem, NAD - Kotha Road, Visakhapatnam, Andhra Pradesh - 530009 :- 23976400012823,23976400006437,23976400025833,23976400018390,23976400020644,23976400013573,23976400013615,23976400018838,23976400023960,23976400021865,23976400019034,23976400016527,23976400013920.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400026777, 22786400026744, 22786400027296.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277:- 16716400082965,16716400074079,16716400067594,16716400075589,16716400076322,16716400083062,16716400082981,16716400082924,16716400065523,16716400085380.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa, Cuddapah, Andhra Pradesh-516001 :- 23246400013241,23246400015089,23246400012953,23246400008977,23246400013118.

Br.Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital,Rajeswari Nagar, Kurnool, Andhra Pradesh-518002, Ph no. 0851-274331:- 22986400012146,22986400012526,22986400016147.

Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400078415,16836400074828,16836400074836,16836400074844,16836400074646,16836400076146,16836400078621,16836400078928,16836400069620,16836400078233,16836400071519,16836400078969,16836400079264,16836400079306.

Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Ph: 086628 22080:- 22636400060963,22636400061524,22636400061714,22636400066762,22636400062316,22636400061458,22636400068248,22636400062241,22636400062027,22636400060005,22636400067166,22636400053174,22636400062241,22636400061243,22636400067422,22636400062027.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400041276,13416400046663,13416400046671,13416400038942.

Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur, Andra Pradesh- 522 503 Ph: 08645 259113 :- 22866400033708,22866400033690.

Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh- 532001 Ph: 7012045140 :- 23436400020359,23436400020334,23436400021936,23436400022264,23436400020367,23436400017371,23436400026299,23436400030838,23436400013370,23436400020243,23436400022678,23436400030846,23436400020110,23436400027909,23436400014527,23436400021688,23436400020581,23436400025903,23436400026406,23436400030523,23436400022173,23436400028329,23436400012653,23436400027768,23436400015813,23436400029384,23436400013495,23436400010517,23436400026075,23436400022447,23436400021738,23436400021548,23436400023338.

Br. Ongole : SUKHADHAMAM, D.NO. 5-35/1, Opp. Power Office, Kurnool Road, Ongole, Prakasam- 523 002:- 13516100098383.

Br. Visakhapatnam / Madhurawad :HIG -1262,PM Palem, Madhurwada, Visakhapatnam, Andhra Pradesh - 530041 :- 23526400005754,23526400005853,23526400005887,23526400005861,23526400005895,23526400005994,23526400006000,23526400006026,23526400006109.

Br. Nandyal: Sujoy Paradise, H NO: 26/613E, Near Y Junction, Nandyal, Andhra Pradesh- 518 502 :- 23686400004106.

Br. Hindupur: #18-1-134, M F Road, Hindupur, Sri Sathya Sai, Andhra Pradesh - 515 201 :- 25986400000064

Br. Palamaner : Ground Floor, D. No. 6-1/2, Madanapalli Road, Sai Nagar, Gangavaram, Palamaner, Chittoor-517 408:- 25026400000895,25026400000903,25026400000945,25026400001372,25026400001570,25026400000143,25026400000325,25026400000887.

Bangalore 27-11-2024 Vice President & Zonal Head

సంపాదకీయం

సరైన సమయంలో...

ఒకవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ, మరోవైపు తామే దాని పరిరక్షకులమని చెప్పుకుంటూ దేశ ప్రజల్లో మితవాద శక్తులు అయోమయాన్ని సృష్టిస్తున్న వేళ రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్టు పదాల వినియోగంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ తీర్పుతో మతవాద, మితవాద శక్తుల బండారాన్ని మరోసారి దేశ ప్రజల ముందు అత్యున్నత న్యాయస్థానం బట్టబయలు చేసింది. దేశ ప్రజలందరి స్వేచ్ఛకు, భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి పూచీ ఇచ్చే ఈ పదాల వినియోగంపై అభ్యంతరాలు అర్ధరహితమని తేల్చిచెప్పింది. రాజ్యాంగ వజ్రోత్సవాలకు ఒక్క రోజు ముందు అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ప్రకటించింది. అయితే, నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహించిన వజ్రోత్సవాల్లో సుప్రీం తీర్పు ఊసు నామమాత్రంగా కూడా లేకపోవడం, ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లే సంకల్పం కొంచెం కూడా కనిపించకపోవడం గమనార్హం. దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన సందేశంలోగానీ, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మోడీ చేసిన ప్రసంగంలోగాని ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. కీలకమైన ఈ అంశంపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల వైఖరికి, రాజ్యాంగానికి, దేశ ప్రజలకు పొంచి ఉన్న ముప్పునకు ఈ మౌనాన్ని సంకేతంగానే భావించాలి.

నిజానికి రాజ్యాంగ పీఠికలోని 'లౌకిక..సోషలిస్టు' పదాలపై మితవాద శక్తుల దాడి ఇప్పటిది కాదు. అలాగే ఈ పదాల వినియోగాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను సుప్రీంకోర్టు తిరస్కరించడమూ కొత్త కాదు. పీఠికను సవరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదంటూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రమణ్య స్వామి, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం తోసిపుచ్చింది. పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం ప్రవేశికకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. మన రాజ్యాంగం సజీవంగా, చలనశీలతను కలిగి ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో కేశవానంద భారతి కేసులో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూప (బేసిక్ స్ట్రక్చర్) అంశాన్ని ప్రస్తావించింది. ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక విధానాలు అనుసరించాలన్నది రాజ్యాంగం నిర్దేశించలేదని, అదే సమయంలో అందరికీ సమాన అవకాశాలు, సమానత్వం ఉండాలన్న రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షను సోషలిస్టు అనే పదం తెలియచేస్తుందని ధర్మాసనం వివరించింది. ప్రభుత్వానికి సొంత మతం ఉండదని, అన్ని మతాల వారు సమానమే అని ప్రజలందరికి సమాన హక్కులు వర్తిస్తాయని, ప్రభుత్వానికున్న లౌకిక స్వభావం ప్రజల మత విశ్వాసాల ఆచరణను అడ్డుకోకూడదని పేర్కొంది. ప్రభుత్వం ఏ మతానికీ మద్దతివ్వకూడదని, అలాగే ఏ మతాన్ని వ్యతిరేకించకూడదని ధర్మాసనం దిశా నిర్దేశం చేసింది. ఇప్పుడే కాదు, 1994 నాటి ఎస్ఆర్ బొమ్మయ్ కేసులో సెక్యులరిజాన్ని రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగంగా సుప్రీంకోర్టు పేర్కొంది. వివక్ష లేకుండా అన్ని మతాల వారికి సమాన అవకాశాలు, భద్రత కల్పిస్తామని సెక్యులరిజం అనే పదం తెలుపుతుందని మరో కేసులో వివరించింది. 1978లోని ఫ్రాన్సిస్ కొరోలి వర్సెస్ యు.టి ఆఫ్ ఢిల్లీ, 1996లో జాతీయ మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన పిటిషన్‌లోనూ, 2002లో అరుణా రాయ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులోనూ అత్యున్నత న్యాయస్థానం ఇదే వైఖరిని పదేపదే చెప్పింది.

'భారత ప్రజలమైన మేము..'అంటూ ప్రారంభమయ్యే పీఠిక మన రాజ్యాంగపు ఆత్మ! సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటపు సంఘర్షణ, దాని లక్ష్యాలు, దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు దానిలో ఇమిడి ఉన్నాయి. స్వాతంత్ర్య పోరాటంతో ఏ మాత్రం సంబంధంలేని మితవాద శక్తులు ఆ పోరాట ఫలాలను ధ్వంసం చేయడానికి అదేపనిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. దోపిడికి అన్ని విధాల అనుకూలించే మనువాద భావజాలాన్ని రుద్దడమే వారి లక్ష్యం. ఆ ప్రయత్నాలను ప్రతిఘటించి సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికతత్వాన్ని పెంపొందించే రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

మహనీయుల మాట

సమాజం ముందుకు సాగేది శ్రామిక ప్రజల శ్రమ వలన. వారు నడిపే రాజకీయ పోరాటాల వలన మాత్రమే.

- ఏంగెల్స్

సందర్భం

రైతు కోసం గళమెత్తిన సంస్కర్త ఫూలే

ఎస్. వినయకుమార్

పందొమ్మిదవ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జోతిరావు ఫూలే. జోతిరావు తండ్రి గోవింద్ రావు పూల వ్యాపారి. ఆయనకు కొంత భూమి ఉండేది. ఆ భూమిలో పూలు పండించి పూనాలోని తన అంగట్లో అమ్మేవాడు. చిన్నతనంలో జోతిరావు కూడా పొలంలో, అంగడిలో పనిచేశాడు. అలా రైతు నేపథ్యం నుండి వచ్చిన ఫూలే ఆనాటి శూద్రులు, అతి శూద్రులు ఎదుర్కొంటున్న వివిధ సామాజిక సమస్యలతో పాటు రైతు, కార్మిక సమస్యలపై కూడా పోరాడారు.

ఖండే అనే నాయకుడితో కలిసి బొంబాయిలో కార్మిక సంఘం నెలకొల్పారు. సామాజిక ఆర్థిక పోరాటాలు రెండింటినీ ఆయన నిర్వహించారు. చాలా వరకు సామాజిక దోపిడి. ఆర్థిక దోపిడి కలిసే ఉంటాయి. మన దేశంలో మరీనూ. ప్రతిఘటన లేని ఆర్థిక దోపిడీకి సామాజిక పెత్తనం ఒక అదనపు సాధనం. కనుక ఫూలే రెండు రంగాల్లోనూ పోరాడారు. పూనా ప్రజల చేత 'మహాత్మా' అన్న బిరుదు పొందిన ఫూలే 1827 ఏప్రిల్ 11న పూనాలో పుట్టారు. 1890 నవంబర్ 28న మరణించారు.

ఆనాటి రైతు సమస్యలను బ్రిటిష్ పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి ఫూలే పలు చర్యలు సూచించారు. దాదాపు 150 ఏళ్ల క్రితం 1883లో సేత్కార్యాచ అసూడ్ (సేద్యగాని చర్నాకోల) పేరుతో మరాఠీలో రైతు సమస్యలపై ఒక పుస్తకం రాశారు. అందులో రైతు శ్రమ ఫలితాన్ని మతాచారాల పేర పురోహితులు, భూవివాదాల్లో రైతులను మోసగించి కులకర్ణీలు, బ్రాహ్మణ ఉద్యోగులు అలాగే ప్రభుత్వం వారిని ఎలా దోచుకొంటుందో వివరంగా చెప్పారు. ఆ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సూచనలు నేటికీ ప్రాసంగికమైనవే.

సనాతన ధర్మం ఎంతో గొప్పదని ఎవరు ఎంత భుజం చరిచినా అది శూద్రులను, అతిశూద్రులను ఎలాంటి హక్కుల్లేని దాసులుగా మార్చిందన్నది దాచిపెట్టలేని నిజం. వర్ణాశ్రమ ధర్మాన్ని, పురాణాలను, వేదాలను సవాలు చేసిన ఫూలే రైతుల కోసం కూడా గళం విప్పారు. ఫూలేకు ముందు ఆ తర్వాత వచ్చిన అనేక మంది సంస్కర్తలు ఆంగ్లేయ విద్యతో, యూరపు ఉద్యమాలతో స్ఫూర్తి పొంది హిందూ మతంలో సంస్కరణల కోసం కృషి చేశారు. జవహర్ లాల్ నెహ్రూ చెప్పినట్లు ఆ సంస్కరణలు సమాజంలోని అట్టడుగు తరగతులకు చేరలేదు. ఫూలే దానికి ఒక మినహాయింపు.

హిందూ మతంలో సముద్రయానంపై విధించిన నిషేధం కూడా దోపిడీలో భాగమేనని ఫూలే చెప్పారు. పశ్చిమ దేశాల విజ్ఞానాన్ని, అక్కడి మానవ హక్కులను మన దేశ వాసులు గమనిస్తే తమ ఆధిపత్యానికి, దోపిడికి ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆధిపత్య వర్గాలు భయపడ్డాయన్నారు. శూద్ర రైతుల దయనీయ స్థితికి మతపరమైన, సమాజపరమైన కారణాలు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటినైనా చర్చకు పెట్టాలన్న ముఖ్య ఉద్దేశంతో తాను ఆ గ్రంథం రాశానని చెప్పారు. మతం మానవ కల్పితమే కాదు, అది క్రూరమైందని కూడా ఆయన అన్నారు. బ్రాహ్మణోమ దైవతం (బ్రాహ్మణుడే నా దైవం) అన్న భావన శూద్ర రైతుల్లో ఉన్నంత కాలం వారు పీడన నుండి బయటపడరని చెప్పారు.

రైతును పురోహితులు దోచుకోవడం అతను పుట్టక ముందు నుండే మొదలు పెడ్తారు. అతను చనిపోయాక ఉత్తర క్రియలు, శ్రాద్ధకర్మల పేర కూడా ఎలా దోచుకుంటారో ఫూలే తన పుస్తకంలో వివరంగా చెప్పారు.

బ్రిటిష్ పాలనలో రైతులపై విధిస్తున్న భూమి శిస్తును కట్టలేని స్థితిని వివరిస్తూ ఫూలే ఒక విషయం చెప్పారు. గతంలో రాజుల దగ్గర సైనికులుగా, గుర్రాలు, పశువులు, ఒంటెలు, ఏనుగులకు సంరక్షకులుగా శూద్ర అతిశూద్రుల కుటుంబాల నుండి ఎవరో ఒకరు ప్రభుత్వ ఉద్యోగంలో ఉండేవారు. దాని వల్ల ఆ కుటుంబాలకు భూమి శిస్తు చెల్లించడం ఒక సమస్యగా ఉండేది కాదు. ఇప్పుడు ఆ ఉద్యోగాలు లేవు రైతులు భూమి శిస్తు చెల్లించలేక పోతున్నారని చెప్పారు. కేవలం కొద్ది పాటి భూమిపై ఆధారపడి జీవించే వారి స్థితి నేటికీ అలాగే ఉంది. భూమి శిస్తు లేకపోయినా రైతులు రకరకాల దోపిడీకి గురవుతున్నారు.

తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్ధాకలితో చస్తున్నారని ఫూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.

/ నేడు ఫూలే 134వ వర్ధంతి /

> **తక్కువ భూమి గల రైతులు గొర్రెలు, మేకలు, పశువులు పెంచుకొని కొంత ఆదాయం పొందేవారు. బ్రిటిష్ పాలకులు పచ్చిక బయళ్లను కూడా అడవులుగా గుర్తించడం వల్ల జీవాలకు మేత లేదు. కనుక అడవుల్లో కొంత భాగాన్ని పచ్చిక బయళ్ల కోసం గ్రామాలకు అప్పగించాలని కోరారు. బ్రిటిష్ వారి పారిశ్రామిక ఉత్పత్తులతో పోటీ పడలేక దేశంలోని వృత్తిదార్లు బతుకుదెరువు కోల్పోయారు. తిండి దొరకని స్థితికి చేరారు. అర్ధాకలితో చస్తున్నారని ఫూలే చెప్పారు. రైతులు ఆత్మహత్యల గురించి ఆయన ప్రస్తావించలేదు. కాని ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన మాత్రం వారికి కల్గుతోందని చెప్పారు.**

బ్రిటిష్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఆయన వదల్లేదు. చదువు పేర స్థానిక పన్నుల రూపంలో లక్షల రూపాయలను వసూల్ చేస్తున్నారు. అందులో మూడవ వంతు మాత్రమే అక్కడో ఇక్కడో స్థాపించిన బడులపై ఖర్చు చేస్తున్నారు. పిల్లలను బడికి పంపిస్తున్న రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులందరూ తమ పిల్లలను తప్పక బడికి పంపాలన్న ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేయాలని ఫూలే కోరారు. అలా నిర్బంధోచిత విద్య ఆవశ్యతను ఆయన శతాబ్దంన్నర క్రితమే చెప్పారు. పాఠాలు చెప్పాల్సిన పంతుళ్లు పవిత్రం అపవిత్రం అంటూ విద్యార్థులపై ఆంక్షలు పెడతారు. పైగా క్రతువుల నిర్వహణల్లో మునిగి చదువు చెప్పరు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. కనుక రైతుల పిల్లలు ఎంతమంది చదువుకొన్నారు. వారిలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగంలో చేరగల విద్యను పొందారు అన్న విషయాలను ప్రభుత్వం రాజ పత్రం (గెజిట్)లో ప్రచురించాలని ఫూలే డిమాండ్ చేశారు.

అన్ని ఉద్యోగాలను బ్రాహ్మణులే కాజేయకుండా వారికి వారి జనాభా ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయించి మిగిలిన ఉద్యోగాలను శూద్ర అతిశూద్రులకు ఇవ్వాలన్నారు. రైతుల పిల్లలకు నాణ్యమైన విద్య అందాలంటే రైతు కుటుంబాల నుండే టీచర్లు ఉండాలి. విద్యార్థులకు ఒక నిర్ణీత కాలం సాధారణ విద్యనందించి ఆ తర్వాత వ్యవసాయ సంబంధ శిక్షణనివ్వాలి. వారిలో సత్ప్రవర్తన గల విద్యార్థులను 6వ తరగతి పాసయ్యాక గ్రామ పాటిళ్లుగా నియమించాలి. అలాచేస్తే బ్రాహ్మణ కులకర్ణీ (కరణాల)లు పెట్టే బాధల నుండి రైతులను తప్పించవచ్చు. కొంత కాలం పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించడం ఆపేసి ఆ ఉద్యోగాల్లోకి రైతు కుటుంబాల యువకులను తీసుకోవాలని కూడా ఆయన సూచించారు. బ్రిటిష్ పాలకులు ఆ పని చేయకపోయినా ఫూలే అభిమాని సాహు మహరాజు తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్లను అమలు చేశారు.

ముప్పయ్యేళ్లకు ఒకసారి ప్రభుత్వం భూమి శిస్తును సవరిస్తుంది. ఆ సమయంలో ఎంతోకొంత శిస్తును పెంచకుండా బ్రిటిష్ అధికార్లు ఒప్పుకోరు. పైగా భూమిని సర్వే చేస్తున్నప్పుడు అక్కడ ఉండాల్సిన బ్రిటిష్ అధికార్లు ఆ పనిని బ్రాహ్మణ ఉద్యోగులకు వదిలి వేటకు వెళ్తారు. ఒక క్రమ పద్ధతి లేకుండా బ్రాహ్మణ ఉద్యోగులు శిస్తును పెంచుతారు. భూ వివాదాల కేసుల్లో బ్రాహ్మణ గుమస్తాలు రైతుల స్టేట్‌మెంట్లను మార్చి రాస్తారు. వాటి ఆధారంగా మెజిస్ట్రేట్లు తప్పుడు తీర్పులిచ్చి రైతులకు అన్యాయం చేస్తున్నారు. ఎక్కువ భూమిగల రైతులు తమ భూమిని సాగు చేయక పడావు పెడుతున్నారు. ఫలితంగా తిండి గింజల ఉత్పత్తి తగ్గుతోంది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు పంటల ఉత్పత్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టదు. తమ గోడును కలెక్టర్‌కు చెప్పుకోవడానికి వచ్చిన రైతును బ్రాహ్మణ ఉద్యోగులు గోస పెడ్తారు. తప్పుడు సాకులతో రైతులను అరెస్టు చేయిస్తారు. కేసులు ఎత్తేయడానికి గుమాస్తాలు, పోలీసులు లంచాలు గుంజుతారు. వారు వడ్డీ వ్యాపారుల నుండి కూడా లంచాలు తీసుకొని రైతులను కష్టాల పాల్జేస్తున్నారు. మద్యం, వేట ఈ రెండింటి మైకంలో పడిన ఆంగ్లేయ అధికారులు రైతుల గోస పట్టించుకోరని ఫూలే విమర్శించారు.

వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి కూడా ఫూలే పలు సూచనలు చేశారు. వ్యవసాయంలో యూరపు దేశాల తరహాలో ఆధునిక పనిముట్లను ప్రవేశపెట్టాలి. వాటి ఉపయోగంపై శిక్షణివ్వాలన్నారు. గోమాంస భక్షణను ఆయన వ్యతిరేకించలేదు. అయితే వ్యవసాయానికి అవసరమైన పశువుల సంఖ్య తగ్గకుండా ముస్లింలు, ఆంగ్లేయులు విదేశాల నుండి దిగుమతి చేసుకొని వాటి మాంసం తినాలన్నారు. వాగులపై ప్రభుత్వం చిన్న చిన్న ఆనకట్టలు కట్టి వర్షపు నీటితో పాటు నదుల్లోకి పశువులను వెళ్లే భూసారాన్నీ కాపాడాలని కోరారు. కొండలు, గుట్టల్లో వీలైనన్ని చెరువులు కట్టించాలి. వాటి వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయి. పంటల దిగుబడులూ పెరుగుతాయి. సేద్యపు బావులు తవ్వుకొనే రైతులకు ప్రోత్సాహాలు అందించాలి. విదేశాల నుండి మేలు జాతి గొర్రెలను ప్రభుత్వమే దిగుమతి చేసుకొని ఆ జాతిని అభివృద్ధి చేయాలి. అడవి జంతువుల నుండి పంటలు కాపాడుకోవడానికి రైతులకు తుపాకీ ఉంచుకోవడానికి అనుమతినివ్వాలి. లేదంటే పంట నష్టాన్ని ఉన్నతాధికారుల జీతాల్లో కోసి రైతులకివ్వాలి.

కమ్మరి, వడ్రంగి పని నేర్చుకొన్న రైతు కుటుంబాల పిల్లల్ని విదేశాలకు తీసుకెళ్లి అక్కడి వ్యవసాయ పాఠశాలలను, పంటపొలాలలను చూపెట్టాలి. దాని వల్ల వారు మెరుగైన వ్యవసాయ పరికరాలను తయారు చేయగలరు. లక్షలాది రైతులు సరైన తిండికీ, బట్టకు నోచుకోలేని దశలో పోలీసు, న్యాయ శాఖ, మిలిటరీ, రెవెన్యూ తదితర ఉద్యోగులకు ప్రభుత్వం భారీగా వేతనాలు, పింఛన్లు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు? అలా అని తక్కువ జీతం పొందే సైనికులు, కమ్మర్లు, వడ్రంగుల వంటి వారి జీతాలు తగ్గించరాదు. ఉన్నతాధికారుల జీతాలు తగ్గించాలని కోరారు. చిన్ననాటి ముస్లిం స్నేహితుల వల్ల తనకు హిందూ మతంలోని స్వార్థం ఏమిటో అర్థమయిందన్నారు. తనకు జ్ఞానభిక్ష పెట్టిన స్కాటిష్ మిషన్‌కు, ప్రభుత్వ పాఠశాలకు కృతజ్ఞతలు తెలిపారు. తన అభిప్రాయాలను పుస్తక రూపంలో తెలియచేయడానికి స్వేచ్ఛనిచ్చిన బ్రిటిష్ ప్రభుత్వ రాజకీయ వ్యవస్థకు, పుస్తకం ప్రచురణకు ఆర్థిక సహాయం చేసిన బరోడా మహారాజుకు కూడా ఫూలే కృతజ్ఞతలు తెలిపారు.

/ వ్యాసకర్త 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు,
సెల్ : 9989718311 /

విశ్లేషణ

ప్రపంచ బ్యాంకు రుణం - అమరావతి రాజధాని

డా.బి. గంగారావు

అమరావతి రాజధాని మొదటి దశ నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణ ప్రాజెక్టును ఆమోదించాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ సమక్షంలో ప్రపంచ బ్యాంకు, ఎడిబి లతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ప్రాజెక్టు రుణంలో ప్రపంచ బ్యాంకు, ఎడిబి లు రెండూ రూ.6800 కోట్ల చొప్పున మొత్తం రూ.13,600 కోట్లు ఇవ్వనున్నాయి. మిగిలిన రూ.1400 కోట్లు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుందని, ఈ అప్పుపై కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. రాబోయే ఐదేళ్లలో ఈ రుణాన్ని వినియోగించాల్సి ఉంటుంది. ఈ రుణంతో పాటు గృహ మరియు పట్టణాభివృద్ధి కార్పొరేషన్ (హడ్కో), జర్మనీకి చెందిన కె.ఎఫ్.డబ్ల్యు డెవలప్‌మెంట్ బ్యాంకులు కన్సార్టియంగా ఏర్పడి రూ.15 వేల కోట్లు (11 వేల కోట్లు+4 వేల కోట్లు) రుణం ఇచ్చేందుకు అంగీకరించాయని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రపంచ బ్యాంక్ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా అధికారంలోకి వచ్చి ఐదు నెలల్లో ప్రయత్నం చేసినది కాదు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రపంచ బ్యాంకు నుండి రుణం సేకరించడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే 2019 ఎన్నికల దగ్గరకొచ్చేసరికి టిడిపి, బిజెపిల మధ్య రాజకీయ మిత్రత్వం తెగిపోవడంతో కేంద్ర బిజెపి ప్రభుత్వం అమరావతి రాజధాని కోసం ప్రపంచ బ్యాంకుకు చేసిన రుణ విజ్ఞప్తిని జులై 2019లో ఉపసంహరించుకుంది. ఆ తరువాత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల సమస్యను ముందుకు తీసుకురావడంతో గత ఐదేళ్లలో ప్రపంచ బ్యాంకు ముందడుగు వేయలేదు.

ఇప్పుడు టిడిపి-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆగమేఘాల మీద మరల ప్రపంచ బ్యాంకు రుణం కోసం పావులు కదపటం, ప్రపంచ బ్యాంకు బృందం అమరావతి రాజధాని ప్రాంతం పర్యటన చేయటం, ఎడిబి తో కలిసి రుణం ఆమోదం తెలపటం అన్నీ చక చకా జరిగిపోయాయి.

రాజధాని నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఎపి సిఆర్‌డిఎ), అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ (ఎడిసి)లు స్టేక్ హోల్డర్లుగా కీలక పాత్ర పోషించనున్నాయి. అమరావతి రాజధాని అందులో ఏమేమి నిర్మాణం కాబోతున్నాయో, నిర్మాణాలకు నిధులు ఎలా సమకూర్చుకోవాలి, పరిపాలనా విధి విధానాలు ఎలా ఉండాలి, భవిష్యత్తులో ఎలా ఉండాలో తదితర విషయాలతో ప్రపంచ బ్యాంకు 118 పేజీలతో కూడిన పర్యావరణ, సామాజిక వ్యవస్థల నివేదికను విడుదల చేసింది. అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించి ప్రపంచబ్యాంకు తన వ్యూహాన్ని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన విధి, విధానాలను అభివృద్ధి నమూనాను ఈ నివేదికలో తెలియజేసింది.

ఈ రుణాలు పూర్తిగా సంస్కరణలతో కూడుకున్నవి. ప్రపంచ బ్యాంకు ఆదేశించిన నమూనా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే దశల వారీగా రుణం ఇస్తున్నట్లు తెలిపింది. అలాగే అమరావతి నిర్మాణ ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ప్రాతిపదికన టెక్నికల్, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్లను కూడా ప్రపంచ బ్యాంకు కనుసన్నల్లో నియమించాల్సి ఉంటుంది.

ఈ నివేదికలో మొత్తం 53,748 ఎకరాల్లో 34,390 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా 28,740 మంది రైతులు నుండి సేకరించినట్లు, ప్రస్తుత రాజధాని పరిధి 217 చదరపు కిలోమీటర్లు గాను ఇందులో ప్రస్తుతం ఉన్న 25 గ్రామ పంచాయతీలలో సుమారు లక్ష మంది ప్రజలు ఉన్నట్లు పేర్కొన్నది. ఈ మొత్తంలో పరిపాలనకు అవసరమైన ప్రభుత్వ కాంప్లెక్స్‌లు అనగా సీడ్ కాపిటల్ పరిధి 16.94 చదరపు కిలోమీటర్లు ఉంటుందని తెలిపింది.

రాజధానిని మొత్తం 12 జోన్లుగా విభజించటంతో పాటు నివాస, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, హరిత ప్రాంతాలు అనే నాలుగు విభాగాలుగా ఉంటుందని తెలిపింది. వీటిలో పరిపాలన, న్యాయ, ఎలక్ట్రానిక్, నాలెడ్జ్, ఆరోగ్య, విద్య, ఫైనాన్షియల్, క్రీడా, పర్యాటక అనే తొమ్మిది నగరాలుగా నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నది.

మొదటిది ప్రభుత్వం చేపట్టబోతున్న అన్ని రకాల ప్రాజెక్టుల్లోనూ కార్యకలాపాల్లో ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యంతో చేపట్టాలని కోరింది. ముఖ్యంగా మంచినీరు, రహదారులు, పారిశుధ్యం మురుగునీటి పారుదల, విద్యుత్, కమ్యూనికేషన్లు, పార్కులు, రిక్రియేషన్, ప్రజల ఉమ్మడి సదుపాయాల కల్పన వంటి పౌర సేవలన్నింటిలోనూ ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యం కల్పించాలని అంటే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) కింద చేపట్టాలని కోరుతున్నది. ఉదాహరణకు అమరావతి నగరానికి రోజూ సుమారు 478 మిలియన్ లీటర్ల మంచినీరు అవసరమని పేర్కొన్నది. ఈ మంచినీటి ప్రాజెక్టును పిపిపి కింద చేపట్టాల్సి ఉంటుంది. అలాగే దీని నిర్వాహణకు ప్రత్యేక రెగ్యులేటరీ నీటి బోర్డు ఏర్పాటు చేసి ఈ ప్రాజెక్టును నిర్వహించాలి. దీని ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్‌ను పూర్తిగా ప్రైవేట్ సంస్థకి అప్పజెప్పాలి. మంచినీటి చార్జీలను పూర్తిగా ఈ సంస్థే నిర్ణయిస్తుంది. అలాగే పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ ఇలా అనేక పౌర సేవలు పూర్తిగా ప్రైవేట్ సంస్థల కిందే అమలు చేయబడతాయి. దీనిని బట్టి అమరావతి రాజధాని నగరంలో ఏర్పడబోయే సదుపాయాలు ఎవరికోసమో అర్థం చేసుకోవచ్చు.

> **ప్రభుత్వం చేపట్టబోతున్న అన్ని రకాల ప్రాజెక్టుల్లోనూ కార్యకలాపాల్లో ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యంతో చేపట్టాలని కోరింది. ముఖ్యంగా మంచినీరు, రహదారులు, పారిశుధ్యం మురుగునీటి పారుదల, విద్యుత్, కమ్యూనికేషన్లు, పార్కులు, రిక్రియేషన్, ప్రజల ఉమ్మడి సదుపాయాల కల్పన వంటి పౌర సేవలన్నింటిలోనూ ప్రభుత్వ పెట్టుబడులతో పాటు ప్రైవేట్ పెట్టుబడుల భాగస్వామ్యం కల్పించాలని అంటే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) కింద చేపట్టాలని కోరుతున్నది. మంచినీరు, పారిశుధ్యం, మురుగు నీటి నిర్వహణ ఇలా అనేక పౌర సేవలు పూర్తిగా ప్రైవేట్ సంస్థల కిందే అమలు చేయబడతాయి. దీనిని బట్టి అమరావతి రాజధాని నగరంలో ఏర్పడబోయే సదుపాయాలు ఎవరికోసమో అర్థం చేసుకోవచ్చు.**

రెండోది రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రైవేట్ మార్కెట్ల నుండి కూడా రుణాల రూపంలో సేకరించుకోవాలని కోరింది. ఇందులో మున్సిపల్ బాండ్ల రూపంలో రుణాలు సేకరించుకోవడం ముఖ్యమైనది. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు కూడా అమరావతి బాండ్లు విడుదల చేసి రూ.2 వేల కోట్లు రుణాలు సేకరించారు. ఈ బాండ్ల రుణాల ద్వారా చేపట్టబోయే ప్రాజెక్టులు పిపిపి కింద చేపట్టటంతో పాటు దానిని వ్యాపార పద్ధతిలో నడపాల్సి ఉంటుంది. పన్నులు ఎంత విధిస్తారో, తీసుకున్న రుణాలను ఎలా ఆ ప్రాజెక్టు ద్వారా తీరుస్తారో, ప్రత్యేక ఎస్క్రో అకౌంట్ల ఏర్పాటు మొదలగునవి ముందుగా తెలియజేయాల్సి ఉంటుంది. ఈ తరహా మౌలిక సదుపాయాలు, పౌర సేవలన్నీ వాణిజ్య పరమైనవిగా ఉంటాయి. బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి బాండ్ల రూపంలో మున్సిపల్ సంస్థలు రుణాలు సేకరించుకుంటేనే కేంద్ర ప్రభుత్వ నిధులు పొందేందుకు అర్హత ఉంటుందని ఆంక్షలు విధిస్తున్నది. దీనికోసం ముందుగా మున్సిపల్ సంస్థలు స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో నమోదు కావాలని, ప్రైవేట్ సంస్థల వలే క్రెడిట్ రేటింగ్ ర్యాంకులు పొందాలని ఒత్తిడి చేస్తున్నది. ఇప్పుడు వీటన్నిటికీ ప్రయోగశాలగా అమరావతి రాజధాని కాబోతున్నది.

మూడోది రాజధాని కోసం సేకరించిన భూమిని పూర్తిగా వ్యాపార సరుకుగా మార్చాలని కోరుతున్నది. ఈ భూమిని వివిధ ప్రైవేట్ వ్యాపార, వాణిజ్య సంస్థలకు కేటాయించి తద్వారా పెట్టుబడుల ఫైనాన్సింగ్‌ను సమకూర్చుకొని రాజధాని నిర్మాణానికి వినియోగించుకోవాలని ఆదేశిస్తున్నది. అయితే ఈ నమూనాలో ప్రజల ఉమ్మడి ప్రయోజనాలు ఉండవు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ భూమిని బడా పెట్టుబడిదారులకు కేటాయించే పనిలో చురుగ్గా ఉంది.

నాలుగోది పట్టణ స్థానిక సంస్థ (అమరావతి మున్సిపల్ కార్పొరేషన్) ఎలా ఏర్పాటు చేయాలి? అందులో పౌర సేవలు నిర్వహణ ఎలా ఉండాలి? వీటి కోసం నియమ నిబంధనలు, చట్టాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రపంచ బ్యాంకు ఆదేశించింది. ప్రస్తుతం అమరావతి నగర స్థానిక పరిపాలనా స్వభావాన్ని ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేయలేదు. రాజ్యాంగం నిర్దేశించిన మూడంచెల పరిపాలనా వ్యవస్థలో భాగంగా అమరావతి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులతో మున్సిపల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తారా? లేదా కొన్ని ప్రాంతాలను విడదీసి నోటిఫైడ్ ఏరియాలుగా ఏర్పాటు చేసి సిఆర్‌డిఎ సంస్థ వలే ప్రభుత్వ లేదా ప్రైవేట్ సంస్థ ఆధీనంలో ఉంచుతారా? అనే సందేహాలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

ఒకవేళ అమరావతి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినా దాని అధికారాలు చాలా పరిమితంగానే ఉంటాయి. కార్పొరేషన్ పరిధి లో ఉండే భూమిపై దీనికి ఎలాంటి అధికారం ఉండదు. ఎందుకంటే ఈ భూమి పూర్తిగా ఏపి సి.ఆర్.డి.ఎ పరిధిలో ఉంది. అలాగే మౌలిక సదుపాయాలు, పౌరసేవల కల్పన స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి) ఆధీనంలో జరుగుచున్నాయి. దీని నిర్వహణ అంతా అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ (ఎడిసి) కింద వుంది. దీనిని 2015లో చంద్రబాబు ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ ప్రాజెక్టులో భాగంగా 2013 కంపెనీ చట్టం కింద ఏర్పాటు చేసింది. ఈ లిమిటెడ్ సంస్థపై ఎన్నికైన మున్సిపల్ మేయర్, ప్రజాప్రతినిధులకు ఎలాంటి అధికారం ఉండదు. అలాగే ఇవి చేపట్టే ప్రాజెక్టుల నిర్ణయం, అమలు, జోక్యం, పర్యవేక్షణ ఏ ఒక్క దానిపై కూడా మున్సిపల్ కౌన్సిళ్లకు అధికారం ఉండదు. ఇది పూర్తిగా స్థానిక సంస్థలకు సమాంతర వ్యవస్థ. బ్యూరోక్రాట్లు, ప్రైవేట్ సంస్థలు కలిసి ఈ లిమిటెడ్ సంస్థలను నడుపుతున్నాయి. పట్టణ స్థానిక సంస్థల అధికారాలను నిర్వీర్యం చేసేందుకే ప్రపంచబ్యాంకు ఆదేశాలతో మోడీ ప్రభుత్వం ఈ నిరంకుశ చర్యకు పాల్పడింది.

కనుక ప్రభుత్వం చెబుతున్నట్లు అమరావతి ప్రజా రాజధాని ఎన్నటికీ కాలేదు. ఇది పూర్తిగా కార్పొరేట్ పెట్టుబడుల నమూనాతో, విలాసవంతమైన ఆధునిక సౌకర్యాలతో, వ్యాపార, వాణిజ్య కేంద్రాల లాభాల కోసం, సంపన్నుల రాజధానిగా నిర్మాణం చేయడానికి ప్రపంచ బ్యాంకు ఆధీనంలో నరేంద్ర మోడీ-చంద్రబాబు నాయుడు-పవన్ కళ్యాణ్ బృందం ప్రయత్నం చేస్తున్నది. ఈ నమూనా భారతదేశ పట్టణ ప్రజల ప్రయోజనాలకు, సదుపాయాలకు, సేవలకు తీవ్ర నష్టం కలిగించేదనటంలో ఎలాంటి సందేహం లేదు.

/ వ్యాసకర్త సెల్ : 9490098792 /

'ఇసుక'పై అభిప్రాయ సేకరణ

ఐవిఆర్‌ఎస్‌తో ఆర్టీజిఎస్ అనుసంధానం
నేటి నుంచి అమల్లోకి
సిఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇసుక సరఫరాపై వినియోగదారుల అభిప్రాయాలు సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. అభిప్రాయ సేకరణ ఐవిఆర్ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్)ను, ఆర్టీజిఎస్‌తో అనుసంధానం చేయాలని చెప్పారు. ఈ వ్యవస్థ గురువారం నుంచే అమల్లోకి తీసుకురావాలని అన్నారు. ఇసుక సరఫరాపై ఆ శాఖ అధికారులతో సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నారా, లేదా అనే విషయాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఇసుక అవసరాలు దృష్టిలో ఉంచుకుని ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి కమిటీలు, భూగర్భవనరుల శాఖ కలిసి ఇసుక లభ్యతను గుర్తించి అనుమతులు వేగవంతం చేయాలన్నారు. వ్యక్తిగత అవసరాలకు ఇసుక కోసం దరఖాస్తు చేసుకున్న వారికి జాప్యం లేకుండా అనుమతి ఇవ్వాలన్నారు.

నైపుణ్య గణనపై మంత్రి లోకేష్ సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైపుణ్య గణన అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఇందుకు సంబంధించి ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక మదింపు కోసం ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించిందని అధికారులు మంత్రికి తెలిపారు. నైపుణ్య గణన పూర్తయిన తర్వాత జెపాల్ సంస్థ ద్వారా గణాంకాల విశ్లేషణ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. నాక్ ఆధ్వర్యంలో అమరావతిలో నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణ ఇవ్వాలని లోకేష్ సూచించారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎస్ సురేష్‌కుమార్, ఎండి జి గణేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్, కె రఘు పాల్గొన్నారు.

గిరిజనేతరులకు ఎలా కేటాయిస్తారు?

ప్రజాశక్తి, అమరావతి

గిరిజన ప్రాంతాల్లో మద్యం దుకాణాలను గిరిజనేతరులకు ఇవ్వరాదంటూ దాఖలైన పిల్‌లో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులకు మద్యం దుకాణాలు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. కౌంటర్ వేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశించింది. గిరిజన ప్రాంతాల్లో మద్యం షాపుల్ని గిరిజనేతరులకు కేటాయించరాదంటూ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు టి.వెంకటశివరామ్ వేసిన పిల్‌పై విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

● చంద్రబాబు సీఎంగా ఉండగా 2014-19 కాలంలో జరిగిన పలు స్కాంలపై నమోదైన కేసులకు చెందిన కేసు డైరీలు, చార్జిషీట్లను హైకోర్టుకు అందజేసేలా సీఐడీకి ఉత్తర్వులు ఇవ్వాలంటూ జర్నలిస్ట్ బాలగంగాధర్ తిలక్ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. ఈ కేసుల్ని సీబీఐ, ఈడీలకు అప్పగించాలనే మెయిన్ పిటిషన్‌లో కౌంటర్ వేసేందుకు ప్రభుత్వానికి గడువు ఇచ్చింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం ఆదేశించింది.

వేగవంతంగా వైద్య కళాశాలల్లో ఖాళీల భర్తీ

● మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీ పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలో బుధవారం ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రిన్సిపాల్స్‌తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ఎంసీ హెచ్ అక్రెడిటేషన్ పొందేందుకు కూడా కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ అర్హతల పరిశోధనా విభాగాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, డిఎంఇ డాక్టర్ నరసింహం పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, గుంటూరు

ఆర్.సి.నెం.54/దత్తత/డిసిపియు/2018. **ప్రకటన** తేది : 21.11.2024

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడు ప్రత్యేక దత్తత సంస్థ / శిశుగృహ, గుంటూరు నందు ఈ బాలురు ఆశ్రయము పొందుచున్నారు. కావున ఈ బాలురికి జన్మనిచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఈ వార్త ప్రచురణ తేది నుండి 30 రోజులలోపు ఈ బాలురిని తిరిగి పొందుటకు తగిన ఋజువులతో దిగువ సంతకముదారుని సంప్రదించవలెను. లేని ఎడల, ఈ పిల్లలను అనాథలుగా ధృవీకరించుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత ఇవ్వబడునని తెలియజేయడమైనది. ఫోన్ నెం.7901597294 / 7901597296.

సుహాస్ చంద్ర

సావియో క్లామాకస్

DIPRNo.14691/CL/ADVT/1/1/2021-22

సం/- జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి, గుంటూరు

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

నమోదిత కార్యాలయం:- ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరావల్, గుజరాత్-362266 శాఖ కార్యాలయం: 3వ అంతస్తు, 40-1-52సి, కెబిసిఎల్ భవనం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎదురు, బెంజ్ సర్కిల్ వద్ద ఎమ్‌జి రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010.

ఇన్వెంటరీ డిస్పోజల్ యొక్క బహిరంగ ప్రకటన - ఇది ఎవరికి సంబంధించినది

ఆ ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్‌ఎఫ్ఎల్) 29.10.2024 తేదీన లోన్ అకౌంట్ బేరింగ్ నం. LNVI-JPNO-07200069606, LNVIJLAP-05160026377 లో ఎబిహెచ్‌ఎఫ్ఎల్ వద్ద ఉన్న ఇన్వెంటరీని పారవేయడం కొరకు నోటీసు జారీ చేసిందని గమనించండి.

29.10.2024 తేదీన ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్‌ఎఫ్ఎల్) జారీ చేసిన చరాస్తుల తొలగింపు నోటీసుకు సూచన చేయబడింది, దీనిలో ఫ్లాట్ నంబర్- జి1, శ్రీ వనం రెసిడెన్సీ, మహీంద్ర షోరూము ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఎపి-521108 వద్ద ఉన్న జాబితాను తీసివేయమని రుణగ్రహీతలకు సూచించమైనది. నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపు రుణం పొందే సమయం.

అనేక రిమైండర్‌లు మరియు తగినంత సమయం అందించినప్పటికీ, రుణగ్రహీత ఆవరణ నుండి ఇన్వెంటరీని తీసివేయడంలో విఫలమయ్యాడు.

అందువల్ల, పైన పేర్కొన్న చిరునామాలో ఉన్న దిగువ వివరించిన చరాస్తులు "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదైనా ఉంది" ప్రాతిపదికన శ్రీ వనం రెసిడెన్సీలోని ఫ్లాట్ నెం- జి1, మహీంద్ర షోరూము ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి-521108 వద్ద ఉన్న ఇన్వెంటరీ ప్రాంగణంలో విక్రయం జరుగుతుంది మరియు ఆసక్తి గలవారు చరాస్తుల తనిఖీ కొరకు సందర్శించవచ్చు.

రిజర్వ్ ధర రూ.1,69,000/-మరియు బయానా మొత్తం రూ.1,00,000/-అత్యధిక కొటేషన్ ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆమోదానికి లోబడి ఉంటుంది మరియు అధీకృత అధికారి ఏదైనా నిర్దిష్ట ఇన్వెంటరీకి లేదా అన్నింటికి సంబంధించి ఏమైనా కారణాలను కేటాయించకుండానే అన్ని లేదా ఏదైనా ఆఫర్‌లు/బిడ్‌లను స్వీకరించే లేదా తిరస్కరించే హక్కును కలిగి ఉంటారు. అతని నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉంటుంది.

ఏదైనా ఇన్వెంటరీ సంబంధిత ప్రశ్న కొరకు, మీరు పని రోజులలో కార్యాలయ వేళల్లో (ఉ.10:00 గం. నుండి సా.5:00 గం. వరకు) పైన పేర్కొన్న విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చు.

ఆర్టికల్ వివరణ	అంచనా విలువ	ఓవెన్	500
ఎయిర్ కండీషినర్-మిత్సుబిషి	14000	పూజ రూము ఐటములు	300
ఎయిర్ కండీషినర్- 5	32000	రిఫ్రిజిరేటర్-శాంగ్‌సంగ్	15000
అన్నీ షోకేస్ ఐటములు	500	రిఫ్రిజిరేటర్- స్మాల్	500
సెంటర్ టేబుల్	300	శాండిల్ లైట్	500
చిమ్నీ	2000	షూ స్టాండ్	500
కంప్యూటర్ టేబుల్	500	సైడ్ టేబుల్	500
కంప్యూటర్, సిపియు, స్కానర్	1500	సోఫా సెట్ 3+2+2	8000
కార్నర్ టేబుల్స్	600	సోఫా సెట్స్	8000
కప్‌బోర్డు ఆర్టికల్స్	200	స్పోర్ట్స్ సైకిల్స్	20000
సైడ్ ఫోల్డర్ తో డబుల్ బెడ్	6000	స్టవ్	600
మాట్రస్‌తో డబుల్ కాట్	8000	సూరింగ్ ఉడెన్	600
ఫ్యాన్లు	600	టీ స్టూల్	400
గ్యాస్ సిలిండర్లు	1000	టెలివిజన్	2000
గీజర్లు	1500	టెలివిజన్- వంపులుగల	14000
గ్రైండరు	1000	చెత్త బక్కెట్లు	60
హోమ్ థియేటర్	1000	పాత్రలు	200
2 బ్యాటరీలతో పాటు ఇన్వేటర్	1200	గోడ హ్యాంగింగ్స్	600
లైట్లు	200	వార్డ్రోబ్	500
బెడ్‌తో మాట్రస్	4000	వాషింగ్ మిషన్	8000
అద్దం	100	ఉడెన్ కుర్చీ	500
మిక్సర్ గ్రైండర్	1500	6 సీట్లతో ఉడెన్ డైనింగ్ టేబుల్	10000
మోటారు	500	ఉడెన్ టేబుల్	500

తేది : 28.11.2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

టాటా క్యాపిటల్ లిమిటెడ్

TATA

రిజిస్టర్డు చిరునామా: టవర్-ఎ, 11వ అంతస్తు, పెనిసుల బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.

స్వాధీనతా ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే అనుబంధం-4 ప్రకారం)

మేము, టాటా క్యాపిటల్ లిమిటెడ్ (ఇందు తదుపరి "టిసిఎల్-ట్రాన్స్‌ఫెరీ"గా పేర్కొనబడును), కంపెనీల చట్టం, 2013 ("సదరు స్కీమ్") యొక్క సెక్షన్ 66 మరియు ఇతర వర్తించు నియమాలతో చదువబడే సెక్షన్లు 230 నుండి 232 యొక్క నియమాల క్రింద ట్రాన్స్‌ఫెరర్స్ గా టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు ట్రాన్స్‌ఫెరీగా టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") మధ్య అంగీకరించిన స్కీమ్ ఆఫ్ అరేంజిమెంట్ ఆధారంగా, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి వారిచే జారీచేయబడిన తేది 24 నవంబర్ 2023 నాటి ఆదేశాల ఆధారంగా టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇందు తదుపరి టిసిఎఫ్ఎస్ఎల్-ట్రాన్స్‌ఫెరర్ గా పేర్కొనబడును) ద్వారా మా రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిసుల బిజినెస్ పార్క్, గన్‌పత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, వద్ద కలిగియుండి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "చట్టం"గా పేర్కొనబడును) యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువ నోటీసును మీకు బట్వాడా చేశాము.

ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు సర్ఫాసీ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న వ్యక్తి/లు పేర్కొన్న మొత్తాన్ని భవిష్యత్ వడ్డీ మరియు యాధృచ్ఛిక ఖర్చులు, పైన పేర్కొన్న ఖర్చులతో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, ఈ నోటీసు ప్రకారం సర్ఫాసీ చట్టం మరియు పేర్కొన్న చట్టంలోని ఇతర వర్తించే నిబంధనల క్రింద వివరించబడిన అన్ని లేదా ఏదైనా హక్కులను బ్యాంక్ అమలు చేస్తుంది. ఈ నోటీసు చట్టంలోని ఏవైనా ఇతర నిబంధనల ప్రకారం అవసరమని భావించినందున, అటువంటి ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించే బ్యాంక్ హక్కుకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంది.
తేది : 28.11.2024, ప్రదేశం : కంకిపాడు — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

HDFC BANK We understand your world
డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్ నెం.50-96-5, ప్లాటు నెం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

ముందస్తు అమ్మకం ప్రకటన

Ref. No.HDFC/DFSO/2024-25/2211 — తేది.22.11.2024
టు,
1) **మెస్సర్స్ మహేంద్ర జ్యూయలరీ మార్ట్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ సోలంకి భవేష్,** డోర్ నెం.11/49/49, శివాలయం వీధి, వన్ టౌన్, విజయవాడ-500001.
2) **శ్రీ సొలంకి భవేష్, తండ్రి. శ్రీ శాంతిలాల్ సోలంకి,** డోర్ నెం.11-10-27, 1వ అంతస్తు, అమ్మిశెట్టి వారి వీధి, వన్ టౌన్, విజయవాడ, కృష్ణా జిల్లా-520001.
3) **శ్రీమతి స్నేహ కొత్తారి, తండ్రి. అశోక్ కుమార్ కొత్తారి,** డోర్ నెం.11-10-27, 1వ అంతస్తు, అమ్మిశెట్టి వారి వీధి, వన్ టౌన్, విజయవాడ, కృష్ణా జిల్లా-520001.
4) **శ్రీమతి చంపా దేవి సోలంకి, భర్త. శ్రీ శాంతిలాల్ సోలంకి,** డోర్ నెం.11-10-27, 1వ అంతస్తు, అమ్మిశెట్టి వారి వీధి, వన్ టౌన్, విజయవాడ, కృష్ణా జిల్లా-520001
శ్రీ/శ్రీమతి,
Ref : తేది.19.03.2024 నాటి సర్ఫేసి యాక్ట్, 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద నోటీసు
Ref : స్వాధీనత నోటీసు తేది : 08.07.2024
Ref : మెస్సర్స్ మహేంద్ర జ్యూయలరీ మార్ట్
విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తి యొక్క అమ్మకం ప్రకటన
మేము, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్‌గా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ యొక్క సెక్షన్ 13(2) మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ - 2002 (సర్ఫేసి యాక్ట్ - 2002) ప్రకారం సెక్షన్ 13 క్రింద పైన పేర్కొన్న చట్టంలోని అధికారాలను నియమాలను మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 రూల్ 3 ప్రకారం సంబంధిత అధీకృత అధికారి ద్వారా సెక్షన్ 13(2) ప్రకారం మీకు మా ఖాతాలో ఉన్న బకాయి మొత్తంచెల్లించమని **తేది.19.03.2024** డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. కావున చిరునామాదారులు మా ఖాతాలో ఉన్న ఋణం మొత్తం వడ్డీతో సహా 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
ఖాతాలో పేర్కొన్న చిరునామాదారులైన మీరు పలుమార్లు నోటీసు పంపిన మీరు నోటీసు నిర్లక్ష్యం చేసి చెల్లించడంలో విఫలమయ్యారు. కావున మీరు ఋణం తీసుకున్నప్పుడు మీరు సంతకం చేసిన నియమ నిబంధనలు సర్ఫేసి చట్టం రూల్ 13(4) సెక్షన్ ప్రకారం నోటీసును ఇచ్చు ఉన్నారు మరియు సర్ఫేసి చట్టం రూల్ 8(3) ప్రకారం **తేది.08.07.2024 న** సెక్యూర్డ్ ఆస్తి / ఆస్తిని జప్తు / స్వాధీనం చేసుకోబడును. సర్ఫేసి చట్టం 2002 ప్రకారం స్వాధీన నోటీసు 8(1) మరియు 8(2) యొక్క నియమ నిబంధనలు వర్తించబడును. పైన పేర్కొన్న చట్టంనకు బ్యాంకు లోబడి ఉంటుంది.
స్థిరాస్తుల యొక్క వివరములు
షెడ్యూల్-ఎ : **1)** విజయవాడ రూరల్ మండలం-521212, నూన్న గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.722/1, పాత అసెస్‌మెంట్ నెం.2029, ప్రస్తుతం అసెస్‌మెంట్ నెం.3704 వద్ద గల విస్తీర్ణం 173.13 చ॥గ॥లులోని పాత డోర్ నెం.15-35, కొత్త డోర్ నెం.15-21 తో ఉన్న ఖాళీ భూమి ఆస్తి. **(దస్తావేజు నెం.6472/2022, తేది.02.11.2022 ఎస్.ఆర్.ఓ నున్న, దస్తావేజు హోల్డర్ శ్రీ భవేష్ సోలంకి గారి పేరున కలదు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** 0.00 అ॥లు - హద్దు లేదు, **దక్షిణం :** 48 అ॥లు - శారత ఫౌండ్రీ గోడ, **తూర్పు :** 65 అ॥లు - కొనుగోలుదారునికి అమ్మినది, **పడమర :** 80.9 అ॥లు - విజయవాడ నుండి నూజివీడు రోడ్డు.
2) విజయవాడ రూరల్ మండలం-521212, నూన్న గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.722/1, పాత అసెస్‌మెంట్ నెం.2029, ప్రస్తుతం అసెస్‌మెంట్ నెం.3704 వద్ద గల విస్తీర్ణం 357.12 చ॥గ॥లులోని పాత డోర్ నెం.15-35, కొత్త డోర్ నెం.15-21 తో ఉన్న ఖాళీ భూమి ఆస్తి. **(దస్తావేజు నెం.6470/2022, తేది.02.11.2022 ఎస్.ఆర్.ఓ నున్న, దస్తావేజు హోల్డర్ శ్రీమతి చంపా దేవి సోలంకి గారి పేరున కలదు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** 49.6 అ॥లు - 30 అ॥ల రోడ్డు, **దక్షిణం :** 49.6 అ॥లు - శారత ఫౌండ్రీ గోడ, **తూర్పు :** 65 అ॥లు - ఎ. సాయి కుమారి, **పడమర :** 65 అ॥లు - పి. రమేష్ గారికి అమ్మినది.
3) విజయవాడ రూరల్ మండలం-521212, నూన్న గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.722/1, పాత అసెస్‌మెంట్ నెం.2029, ప్రస్తుతం అసెస్‌మెంట్ నెం.3704 వద్ద గల విస్తీర్ణం 241.66 చ॥గ॥లులోని పాత డోర్ నెం.15-35, కొత్త డోర్ నెం.15-21 తో ఉన్న ఖాళీ భూమి ఆస్తి. **(దస్తావేజు నెం.6471/2022, తేది.02.11.2022 ఎస్.ఆర్.ఓ నున్న, దస్తావేజు హోల్డర్ శ్రీ భవేష్ సోలంకి గారి పేరున కలదు) దస్తావేజు ప్రకారం హద్దులు : ఉత్తరం :** 33.6 అ॥లు - 30 అ॥ల రోడ్డు, **దక్షిణం :** 33.6 అ॥లు - శారత ఫౌండ్రీ గోడ, **తూర్పు :** 65 అ॥లు - పి. మీనాక్షి గారికి అమ్మినది, **పడమర :** 65 అ॥లు - కొనుగోలుదారునికి అమ్మినది.
ప్రతిపాదిత ప్రకారం నియమాలకు అనుసరించి సంతకం చేసిన వారి యొక్క స్థిర, చర మరియు తనఖా ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తారు.
పైన పేర్కొన్న నోటీసు ప్రకారం ఖాతాదారుని స్థిరాస్తిని ఈ క్రింద పేర్కొన్న రూల్ 8(5) ప్రకారం ఏదో ఒక నియమాన్ని అనుసరించి నోటీసు తేదీ నుండి సరిగ్గా 30 రోజుల తరువాత అమ్మకానికి ఉంచబడును. ఖాతాలో చిరునామాదారులకు నోటీసు ఇవ్వబడింది.
ఎ) ఇదేవిధమైన ఆస్తులతో వ్యవహరించు వారు లేదా ఆస్తులను కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా, బి) ప్రజల నుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా, సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా, డి) ప్రైవేట్ ట్రీటి.
దయచేసి ఖాతాలో చిరునామాదారులు దృష్టికి ఈ నోటీసును వినియోగించినప్పుడు మీ యొక్క తనఖా మొత్తం బకాయిలు వడ్డీతో సహా మరియు బ్యాంక్ ఖర్చులతో పాటు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను టెండరు చేయవచ్చును. సర్ఫేసి చట్టంలో పేర్కొనబడిన సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం నోటీసులో వివరించిన ప్రకారం ఆస్తుల విక్రయానికి కొటేషన్లు పిలవడానికి ముందు, టెండర్లు ఆహ్వానించడానికి ముందు, వేలం వేయడానికి ముందు, ప్రైవేట్ ఒప్పందాలు జరపడానికి నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైని మీరు బకాయిలు మొత్తం చెల్లించవచ్చును. అలా కానిచో బ్యాంక్ నుండి మీ సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి మీరు అర్హత ఉండదని దయచేసి గమనించగలరు.
ఖాతాలో చేరిన చిరునామాదారులు **తేది.29.02.2024** నాటికి మీరు చేసిన **మొత్తం రూ.4,92,93,259.87 పై (అక్షరాల నాలుగు కోట్ల తొంభై రెండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయల ఎనభై ఏడు పైసలు మాత్రమే) తేది.01.03.2024** నుండి తదుపరి వడ్డీతో సహా నోటీసు ఇచ్చిన తేదీ వరకు మొత్తం చెల్లించమని కోరడమైనది మరియు పైన పేర్కొన్న కాలపరిమితి లోపు చర రియు స్థరాస్తులు సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనాన్ని వెనుకకు తీసుకోండి. మీరు **తేది.19.03.2024 న** డిమాండ్ నోటీసులో మరియు **తేది.08.07.2024 న** స్వాధీనత నోటీసులో పేర్కొన్న కాలపరిమితి దాటిన యెడల మీరు కోరిన విధంగా బకాయిలను చెల్లించడంలో విఫలమైనచో **తేది.01.03.2024** నుండి దానిపై తదుపరి వడ్డీ పాటు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్ వారి ఇష్ట ప్రకారం వారి యొక్క ఆసక్తి అనుసరించి మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తుల విక్రయానికి కొనసాగించడానికి స్వేచ్ఛను కలిగి ఉంటారు. మీరు ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించని పక్షంలో బ్యాంక్ పైన పేర్కొన్న పద్ధతిలో ఆస్తిని విక్రయించబడును.
బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు & ఆక్షేపణలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడుతుందని దయచేసి గమనించగలరు.
స్థలం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంక్ లి.,

UCO BANK అసెట్ మేనేజిమెంట్ బ్రాంచి (2804): 6-3-1108, గ్రౌండ్ ఫ్లోర్, నవభారత్ చాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 (తెలంగాణ)

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద బ్యాంకుకు తాకట్టుపెట్టబడిన స్థిరాస్తుల అమ్మకం.
ఏదైతే, బ్యాంకు యొక్క అధీకృత అధికారి, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద **డిమాండ్ నోటీసు** జారీచేసి మరియు ఇందు తదుపరి సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సార్ఫసీ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద బ్యాంకుకు తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంచేసుకున్నారు** మరియు అధీకృత అధికారి సామర్థ్యం మేరకు క్రింది సంతకందారు పబ్లిక్ నుండి బకాయిల రియలైజేషన్ కొరకు ఇందు దిగువ వివరించిన రుణగ్రహీతలు/ హామీదారుల యొక్క దిగువ ఆస్తుల అమ్మకం కొరకు నిర్ణయించారు.

వేలం తేది& సమయం: 30.12.2024 మ॥ 12:00గం. నుండి సా॥ 05:00గం.లు 10 నిమిషాల ఆటో పొడిగింపుతో.
ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది: 29.12.2024 సా॥5:00గం.లు

క్ర సం	రుణగ్రహీతలు/హామీదారు పేరు& చిరునామా	1) డిమాండ్ నోటీసు తేది, 2) స్వాధీనతా తేది, 3) ప్రస్తుత బకాయి మొత్తాలు	ఆస్తి పరిశీలించుట కొరకు తేది& సమయం
1	**1) మెసర్స్ కొమ్మినేని ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్,** 8-3-1021, ప్లాట్ నం.24, కృష్ణా విహార్, 3వ అంతస్తు, హెచ్‌డిబి బ్యాంక్‌లేన్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073. **రిజిస్టర్డు ఆఫీసు:** 614 & 413, అన్నపూర్ణ బ్లాక్, ఆదిత్య ఎంక్లేవ్, అమీర్‌పేట్, హైదరాబాద్. **1) మిస్ పర్నాతి కొమ్మినేని, తండ్రి కీ॥శే॥ ఉమా కొమ్మినేని, 2) మిస్ ప్రతిమా కొమ్మినేని, తండ్రి కీ॥శే॥ ఉమా కొమ్మినేని, 3) శ్రీ ప్రవీణ్ కుమార్ కొమ్మినేని, తండ్రి కీ॥శే॥ వెంకట రమణప్ప,** ఇ.నం.8-2-120/11/096, ఫ్లాట్ నం.201, బ్లాక్-ఎ, శ్రీ నిలయ, ఆసియన్ మానోర్, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **4) శ్రీ అజయ్ కుమార్ మన్నె, తండ్రి ఎం.వి. కృష్ణయ్య,** కేరాఫ్ కొమ్మినేని ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, 8-3-1021, ప్లాట్ నం.24, కృష్ణా విహార్, 3వ అంతస్తు, హెచ్‌డిబి బ్యాంక్‌లేన్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073. **5) శ్రీమతి శైలారాణి యార్లగడ్డ,** కేరాఫ్ కొమ్మినేని ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, 8-3-1021, ప్లాట్ నం.24, కృష్ణా విహార్, 3వ అంతస్తు, హెచ్‌డిబి బ్యాంక్‌లేన్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073.	1)డిమాండ్ నోటీసు తేది: 12.08.2021. 2) స్వాధీనతా తేది: 17.12.2021. 3)30.09.2024 నాటికి రూ.8,91,95,181/- ప్లస్ ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు, మొ॥వాటితోపాటు పై చెప్పిన మొత్తాలపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ	10-12-2024 11.00 AM to 04.00 PM
	ఆస్తి వివరణ: యాకమర్రు గ్రామం, తోట్లవల్లూరు మండలం:, కృష్ణా జిల్లా, ఆం.ప్ర వద్దగల రాజ రాజేశ్వరి రైస్ మిల్ దగ్గర, డోర్ నం.3-46 దగ్గరలో ఎల్.పి.నం.141/2015/విజిఎ, "శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్" లేఔట్ లో ఆర్.ఎస్.నం.84/3 లో 1023చ.గ.ల విస్తీర్ణంతో నం.26,27,47 & 48 గల నివాసిత ఖాళీ ప్లాట్లుతో మొత్తం భాగం. **(సేల్ డీడ్ నం. 2604/2016 తేది: 09.06.2016 & శ్రీ కొమ్మినేని ప్రవీణ్ కుమార్)**		
	రిజర్వు ధర: రూ.60,87,000/- **ధరావత్తు డిపాజిట్: రూ.6,08,700/-** **బిడ్ పెంపుదల: రూ.50,000/-**		

నియమాలు& నిబంధనలు: 1) సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో సిఫారసుచేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది. **2)** అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల వివరాలు దిగువ వెబ్‌సైట్స్/వెబ్ పోర్టల్‌లో **https://ebkray.in.** అందుబాటులో ఉంటాయి/ప్రచురించబడినవి: **3)** అమ్మకం అనునది **తేది 30.12.2024న ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 5.00గం.ల వరకు** పై వెబ్‌సైట్ల వద్ద ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారు చేత నిర్వహించబడుతుంది. **4)** ఆస్తులు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, & అక్కడ అది అలాగే ఉంటుంది ప్రాతిపదికన" & "రికోర్స్ బేసిస్ లేకుండా"** విక్రయించబడుతాయి. **5)** గెలుపొందిన బిడ్డరుచేత బ్యాంకుకు చెల్లించు అమ్మకపు చెల్లింపులను ఆదాయపన్ను చట్టం 1961 యొక్క సెక్షన్ 194I1ఎ క్రింద, టిడిఎస్ ప్రాతిపదికన ఉంటుంది మరియు బిడ్ మొత్తం లో మిగతా 75%ను డిపాజిట్‌చేయు సమయంలో గెలుపొందిన బిడ్డరుదారుచేత టిడిఎస్ చేయవలెను. **6)** ఇందు పై షెడ్యూలులో సూచించిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలును అధీకృత అధికారి సమాచారం మేరకు చూపబడినవి, కాని ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పుఒప్పులు కు అధీకృత అధికారి జవాబుదారు కారు. **7)** సార్ఫసీ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు దాని క్రంద రూపొందిన రూల్స్ మరియు పై పేర్కొన్న షరతులు లో సిఫారసుచేసిన షరతులు/రూల్స్/నియమాలు ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు, ఒకవేళ ఎవరైనా ఆసక్తిగల బిడ్డరుదారులు అధీకృత అధికారి/ బ్రాంచ్ ముఖ్యులును సంప్రదించవచ్చును. **8)** బ్యాంకు ఒక ప్రతినిధిని నియమించుట మరియు వేలంలో పాల్గొని స్వంత బిడ్ వేయుటకు అవకాశం ఉంటుంది.
ప్రదేశం: హైదరాబాద్, తేది: 28.11.2024. — సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

TATA CAPITAL HOUSING FINANCE LIMITED
Regd. Office: 11th Floor, Tower A, Peninsula Business Park, Ganpatrao Kadam Marg, Lower Parel, Mumbai – 400013. CIN No. U67190MH2008PLC187552. Contact No. (022) 61827414, (022) 61827375

POSSESSION NOTICE (FOR IMMOVABLE PROPERTY)
(As per Rule 8(1) of the Security Interest Enforcement Rules, 2002)

Whereas, the undersigned being the Authorized Officer of the **TATA Capital Housing Finance Limited.,** under the Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 and in exercise of powers conferred under section 13(12) read with rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002, issued a demand notice dated as below calling upon the Borrowers to repay the amount mentioned in the notice within 60 days from the date of the said notice. The borrower, having failed to repay the amount, notice is hereby given to the borrower, in particular and the public, in general, that the undersigned has taken Possession of the property described herein below in exercise of powers conferred on him under section 13(4) of the said Act read with rule 8 of the said Rules.
The borrower, in particular, and the public in general, are hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of the **TATA Capital Housing Finance Limited,** for an amount referred to below along with interest thereon and penal interest, charges, costs etc. from date of demand notice.
The borrower's attention is invited to provisions of sub-section (8) of Section 13 of the Act, in respect of time available, to redeem the secured assets.

Loan Account No.	Name of Obligor(s)/Legal Heir(s)/Legal Representative(s)	Amount & Date of Demand Notice	Date of Possession
TCHHL0803000100084406	Mr. Chenv Sai Krishna as Borrower and Mr Ch. Hanumantha Rao (Co-Borrower)	As on 06-09-2024 an amount of Rs. 48,23,319/- (Rupees Forty Eight Lakh Twenty Three Thousand Three Hundred and Nineteen Only) and Demand notice dated. 06-09-2024.	26th November 2024

Description of Secured Assets/Immovable Properties: All that the piece and parcel of an extent of 520 Sq.yds or 434.72 Sq.Mtrs or residential site with all rights or easement situated in R.S.No.314/2, nearest Door No.3-101 situated at Penamakuru Village, Penamakuru Gram Panchayat Area, Thotlavalluru Mandal, Vuyyuru Sub-Registry-521165, Krishna District, AP. Item No.1 for 30 Sq.yds: Item No.2 for 490 Sq.Yds. Total Extent is 520 Sq.yds of site standing on the name of Mr CHENV Sai Krishna vide Registered Sale Deed No.5796/2015 and **Bounded as follows:- Boundaries:- IST ITEM:- East** : Property of Prakya Srinivasa Sarma and others, **South** : Property of Kode Venakteswara Rao, **West** : Property of Kanakamedala Konaraju, **North** : 2nd Item. **2ND ITEM East** : Property of Prakya Pattabhi Rama Sarma and others, **South** : 1st Item, Property of Kanakamedala Konaraju, **West** : Property of Kanakamedala Konaraju, **North** : Property of Yenigalla Suryanarayana.
Place: Krishna District — Sd/- Authorised Officer
Date: 26.11.2024 — For Tata Capital Housing Finance Limited

వక్ఫ్ బిల్లుపై జెపిసి పొడిగించండి

- బిజెపి ఎంపి నిషికాంత్ దుబే తీర్మానం
- ఇప్పటికే ప్రతిక్షాలు డిమాండ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వక్ఫ్ బిల్లుపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) సమయాన్ని పొడిగించాలని బిజెపి ఎంపి నిషికాంత్ దుబే డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జెపిసి సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఇప్పటికే ప్రతిపక్షాలు వక్ఫ్ బిల్లుపై జెపిసి సమయాన్ని పెంచాలని కోరాయి. ఈ విషయంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశాయి. ప్యానెల్ 25 సార్లు మాత్రమే సమావేశమైనందున, భాగస్వాముల తమ అభిప్రాయాలను సమర్పించడానికి మరింత సమయం అవసరమని వారు తెలిపారు. నవంబర్ 29 గడువులోగా ప్రక్రియను ముగించడానికి ప్రభుత్వం యోచిస్తోందని ప్రతిపక్ష ఎంపిలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన పార్లమెంటరీ ప్యానెల్ సమావేశంలో బిజెపి ఎంపి నిషికాంత్ దుబే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో వచ్చే బడ్జెట్ సమావేశాల వరకు జెపిసిని పొడిగించే అవకాశం ఉంది.

అదానీ ప్రాజెక్టుకు రుణ సాయంపై పునఃపరిశీలన

వాషింగ్టన్ : అదానీ గ్రూప్ చేపట్టిన శ్రీలంక ఓడరేవు ప్రాజెక్టుకు 553 మిలియన్ డాలర్ల రుణాన్ని అందించే విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాన్ని ఓ అమెరికా సంస్థ పునఃసమీక్షిస్తోంది. అవినీతి, మోసం ఆరోపణలపై అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ, మరో ఏడుగురిపై అమెరికా న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అనే సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీలంక రాజధాని కొలంబోలో పోర్ట్ టెర్మినల్ ప్రాజెక్టుకు 553 మిలియన్ డాలర్ల రుణాన్ని అందజేసేందుకు గత నవంబరులో ఈ సంస్థ అంగీకరించింది.

చిన్నారులకు సోషల్ మీడియా నో

- ఆస్ట్రేలియా దిగువ సభలో బిల్లు ఆమోదం

సిడ్నీ : 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న చిన్నారులకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విషయంలో ఆస్ట్రేలియా ఒక అడుగు ముందుకేసింది. పార్లమెంటు దిగువ సభలో ఈ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లుకు ఆస్ట్రేలియా పార్లమెంటులోని ప్రతినిధుల సభలో 102 మంది సభ్యులు మద్దతివ్వగా, 13 మంది వ్యతిరేకించారు. ఈ బిల్లుకు మేజర్ పార్టీలు మద్దతు పలికాయి. ఈ బిల్లు ప్రకారం.. 16 ఏండ్ల లోపు వయసున్న చిన్నారులు సోషల్ మీడియా ఖాతాలు కలిగి ఉండటాన్ని నిరోధించే విషయంలో విఫలమైతే.. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలు 50 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల వరకు జరినామా చెల్లించాల్సి ఉంటుంది. బిల్లు అమలు తర్వాత పెనాల్టీలను ఎదుర్కొనే ముందు.. వయో పరిమితులను అమలు చేయటానికి సోషల్ మీడియా కంపెనీలకు ఒక సంవత్సరం సమయం ఉంటుంది.

ఏం జరగలే..

(మొదటి పేజీ తరువాయి)

అవకతవకలు, కుట్ర, అవినీతి, అధికార దుర్వినియోగం లేవనీ, అవన్నీ సాధారణ వ్యాపార లావాదేవీలేనని గుర్తించింది. వడ్డీ రేటు తగ్గింపు ఎన్‌డిటివి విషయంలోనే జరగలేదనీ, 2007 నుంచి 2010 మధ్య 83 రుణాల్లో జరిగిందని పేర్కొన్నది. బిబి రేటింగ్ కలిగి ఉన్న ఇతర కంపెనీలకు కూడా ఐసిఐసిఐ అలాంటి రుణాలను అందించిందని పేర్కొన్నది. 2008-09, 2009-10 ఆర్థిక సంవత్సరంలో బిబి, తక్కువ రేటింగ్ ఉన్న రుణ గ్రహీతలకు ఐసిఐసిఐ బ్యాంకు మొత్తంగా రూ.8400 కోట్ల లోన్లను అందించిందని సిబిఐ పేర్కొన్నది. రుణాల విషయంలో బ్యాంకింగ్ నియంత్రణ చట్టంలోని సెక్షన్ 19(2) ఉల్లంఘన జరగలేదని వివరించింది.

మధ్యతరగతికి ఏది గతి?

- పెరుగుతున్న ఆర్థిక సవాళ్లు
- పడిపోతున్న ఆదాయాలు
- పట్టణ వినిమయంపై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ : భారత్‌లోని మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు పెరిగాయి. ఆదాయాలు తగ్గడంతో వారి వినిమయంపైనా ప్రభావం పడుతోంది. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ నివేదిక ప్రకారం.. మధ్యతరగతిని ముఖ్యంగా మూడు సవాళ్లు వెంటాడుతున్నాయి. ఆర్థిక మందగమనానికి తోడు టెక్నాలజీ సమస్యలు, కుటుంబాల ఆదాయాలు క్షీణించడం. ఒకప్పుడు ఉపాధి పొందడంలో అత్యంత కీలకంగా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఆటోమేషన్, ఇతర సాంకేతికతతో ఆ వర్గం వారికి ఉద్యోగాలను లేకుండా చేస్తోంది. అదే విధంగా కార్యాలయాలు, ఫ్యాక్టరీల్లోనూ క్లరికల్, సూపర్‌వైజరీ పోస్టులు తగ్గాయి.

"అవుట్‌సోర్సింగ్, ఆటోమేషన్ వాటితో ఖర్చు తగ్గించే చర్యల కారణంగా అనేక మేనేజర్ స్థాయి పోస్టులు అదృశ్యమవుతున్నాయి. ఎఐతో కొన్ని ఉద్యోగాలు పోతున్నాయని ఇటీవల విప్రో ఛైర్మన్ ప్రేమ్‌జీ వ్యాఖ్యలే నిదర్శనం. వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఇబ్బందులు పెరుగుతున్నాయి." అని నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ మాజీ ఛైర్మన్ పిసి మోహనన్ పేర్కొన్నారు. కరోనా తర్వాత భారత వృద్ధి మందగించింది. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి నెట్టబడింది. 2008 ఆర్థిక పతనం వంటి సంక్షోభం కాకపోయినప్పటికీ 2024-25 సెప్టెంబర్ త్రైమాసికంలో కార్పొరేట్ ఆదాయాలు భారీగా తగ్గాయి. గడిచిన రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత క్షీణత. ఆర్థిక వ్యవస్థలలో ఇటువంటి తిరోగమనాలు సాధారణమే అయిప్పటికీ.. మధ్యతరగతిపై వాటి ప్రభావం తీవ్రంగా ఉంది. వినియోగాన్ని భారీగా తగ్గిస్తుంది.

ఆర్‌బిఐ గణంకాల ప్రకారం.. గడిచిన 50 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా జిడిపిలో కుటుంబాల పొదుపు భారీగా పడిపోయింది. పెరుగుతున్న గృహ రుణాల భారం పరిస్థితిని మరింత దిగజార్చింది. స్థూల పొదుపులు స్థిరంగా ఉన్నప్పటికీ, అన్‌సెక్యూర్డ్ రుణాలు పెరగడం నికర పొదుపులను దెబ్బతీస్తున్నాయి. తక్కువ ఆదాయాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. మధ్యతరగతి ప్రజల వ్యయాలు తగ్గడంతో పట్టణ వినిమయం తగ్గిందని ఇటీవల నెస్లె ఇండియా ఎండి సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. మధ్యతరగతిలోని ప్రతికూల పరిస్థితుల వల్లే అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. ఆహార పానీయాల రంగంలో రెండంకెల వృద్ధి రేటు ఇప్పుడు 1.5 శాతం నుంచి 2 శాతానికి పడిపోయిందని నారాయణన్ తెలిపారు. ఇదే తరహాలో హిందుస్థాన్ యూనిలీవర్ సిఇఒ రోహిత్ జావా పేర్కొన్నారు. పట్టణ మార్కెట్లలో ముఖ్యంగా పెద్ద నగరాల్లో వినిమయం తగ్గిందన్నారు. మొత్తం ఎఫ్‌ఎంసిజి కొనుగోళ్లలో మూడింటిలో రెండో వంతూ మధ్యతరగతి ప్రజలదే కావడం విశేషం. వచ్చే త్రైమాసికాల్లో ఈ తిరోగమనం కొంత తగ్గొచ్చని మార్సెల్లస్ రిపోర్ట్ పేర్కొంది. అయితే సాంకేతిక అంతరాయాలు, కుటుంబాల పొదుపులో మాత్రం ఒత్తిడి ఉండొచ్చని విశ్లేషించింది.

వాట్సాప్, జీమెయిల్ వద్దు

- అధికారిక డాక్యుమెంట్లను వాటి ద్వారా పంపొద్దు
- ప్రభుత్వాధికారులకు జమ్మూకాశ్మీర్ ఆదేశాలు

జమ్మూకాశ్మీర్ : అధికారిక డాక్యుమెంట్లను పంపించే విషయంలో థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌లైన వాట్సాప్, జీమెయిల్‌లను ఉపయోగించటాన్ని జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం నిషేధం విధించింది. సమగ్రత, భద్రతను కారణాలుగా పేర్కొన్నది. థర్డ్-పార్టీ ప్లాట్‌ఫామ్‌ల ఉపయోగం ద్వారా ఉండే ముప్పును ఎత్తి చూపింది. ఈ మేరకు సున్నితమైన, అధికారిక సమాచార మార్పిడి విషయంలో ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం.. గోప్యత, పరిమిత సమాచార మార్పిడి, ప్రసారం కోసం ప్రభుత్వాధికారులు ఇక ప్రభుత్వ ఈమెయిల్ సర్వీసులను, దాని తక్షణ సురక్షిత సందేశ ప్లాట్‌ఫామ్‌లను కచ్చితంగా ఉపయోగించాలే ఆదేశాలు జారీ అయ్యాయి. సున్నిత, రహస్య, గోప్యమైన సమాచార ప్రసార విషయంలో థర్డ్-పార్టీ టూల్స్ అయిన వాట్సాప్, జీమెయిల్, ఇలాంటి ఇతర ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగిస్తున్న ట్రెండ్ అధికారుల్లో పెరిగిపోతున్నదన్న విషయం యంత్రాంగం దృష్టికి వచ్చిందని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ సెక్రెటరీ సంజీవ్ వర్మ అన్నారు. థర్డ్-పార్టీ టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా అది అనధికారిక యాక్సెస్, సమాచార ఉల్లంఘన, రహస్యమైన సమాచార లీక్‌కు దారి తీయగలదని తెలిపారు. వాట్సప్, జీమెయిల్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు లేవని ఆయన నొక్కి చెప్పారు. అలాంటి టూల్స్‌ను ఉపయోగించటం ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల సమగ్రత దెబ్బతింటుందనీ, తీవ్రమైన భద్రతా ఉల్లంఘనలకు దారి తీస్తుందని తెలిపారు. వీటికి బదులుగా ప్రభుత్వ మెసెజింగ్ ప్లాట్‌ఫామ్‌లైన ఎన్ఐసీ ఈమెయిల్, సంవాద్, సందేశ్‌లను ఉపయోగించాలని ప్రభుత్వాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

విదేశీ చెల్లింపులకు ఒకటే వడ్డీ రేటు

- శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ నిర్ణయం

కొలంబో : శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ తన మానిటరీ పాలసీలో భాగంగా అంతర్జాతీయ బాండ్ హోల్డర్లకు రుణాలపై బేస్ వడ్డీ రేటు 8 శాతం చెల్లించాలని నిర్ణయించింది. ఇది అన్నిటికీ వర్తిస్తుందని.. ద్రవ్య పరపతి విధానాన్ని సులభతరం చేసినట్లు అక్కడి సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. ఇంతక్రితంతో పోల్చితే వడ్డీ భారం 50 బేసిస్ పాయింట్లు తగ్గనుందని పేర్కొంది. ఇది వరకు రెండు రకాల వడ్డీ రేట్లు అమల్లో ఉన్నట్లు వెల్లడించింది. ఇంటర్నేషనల్ సావరిన్ బాండ్లకు చెందిన 12.55 బిలియన్ డాలర్ల రుణాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి ఐఎంఎఫ్‌తో ఆ దేశం ఒప్పందం కుదుర్చుకున్న మరుసటి రోజే శ్రీలంక సెంట్రల్ బ్యాంక్ ఈ ప్రకటన చేసింది. శ్రీలంకకు ఇచ్చిన అప్పుల్లో సౌత్ ఆసియన్ దేశాల ప్రయివేటు రుణగ్రహీతలు 27 శాతం తగ్గించుకోవడానికి ఇటీవలే ముందుకు వచ్చాయి.

రూపాయి డీలా

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోయింది. బుధవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 15 పైసలు పతనమై 84.44 స్థాయికి దిగజారింది. అమెరికాకు ట్రంప్ అధ్యక్షునిగి ఎన్నికైన తర్వాత డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. మరోవైపు చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. భారత స్టాక్ మార్కెట్ల నుంచి ఎఫ్ఐఐలు తరలిపోవడంతో ప్రతికూల ప్రభావం పడుతోంది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.38 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84.48 కనిష్ఠ స్థాయిని తాకింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచనుంది.

హిజ్బుల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం

- అమలు ప్రారంభం
- 60రోజుల్లోగా సరిహద్దుల నుండి ఇజ్రాయిల్ బలగాల ఉపసంహరణ
- త్రైపాక్షిక యంత్రాంగం అమలు పర్యవేక్షణ

జెరుసలేం, బీరుట్ : ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం బుధవారం తెల్లవారు జాము నుండి అమల్లోకి వచ్చింది. అమెరికా, ఫ్రాన్స్ మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందాన్ని ఇరు పక్షాలు ఆమోదించాయి. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున 4గంటల నుండి కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. 60రోజుల్లోగా తన బలగాలను ఇజ్రాయిల్ క్రమంగా ఉపసంహరిస్తుంది. ఆ స్థానంలో లెబనాన్ ఆర్మీ బాధ్యతలు చేపడుతుంది.

ఒప్పంద నిబంధనల ప్రకారం, 60రోజుల్లోగా ఇజ్రాయిల్, గోలాన్ హైట్స్‌తో లెబనాన్‌ను విభజిస్తున్న బ్లూ లైన్ వద్ద మోహరించబడిన హిజ్బుల్లా కార్యకర్తల స్థానే లెబనాన్ సాయుధ బలగాలను నియమించాలి. ఆ ప్రాంతం నుండి క్రమంగా ఇజ్రాయిల్ ఆక్రమణ బలగాలు కూడా వైదొలగాలి. అక్కడ శాంతి పరిరక్షణ బలగాలకు చోటు లేదు. ప్రస్తుతమున్న త్రైపాక్షిక యంత్రాంగాన్ని అమెరికా, ఫ్రాన్స్ పర్యవేక్షిస్తాయి. ఈ యంత్రాంగంలో ఇజ్రాయిల్, లెబనాన్ ప్రతినిధులతో పాటూ లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్ఐఎఫ్ఐఎల్) ప్రతినిధులు కూడా వుంటారు.

కాగా శాశ్వతంగా కాల్పుల విరమణకు ఈ ఒప్పందం ఉద్దేశించబడిందని అమెరికా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యానించారు. గాజాలో ఇజ్రాయిల్ ఆక్రమణలకు ఈ ఒప్పందంతో ఏమాత్రమూ సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తాజాగా ఈ ఒప్పందం వల్ల హమాస్‌పై ఒత్తిడి పెంచాలన్నది అమెరికా, ఇజ్రాయిల్ లక్ష్యంగా వుంది.

కాల్పుల విరమణకు ముందుబీరుట్‌పై ఇజ్రాయిల్ భీకర వైమానికదాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 10మంది మరణించగా, 35మంది గాయపడ్డారు. సరిహద్దు ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ ఆర్మీ పూర్తిగా వైదొలగేవరకు పౌరులెవరూ ఇళ్లకు తిరిగి రావద్దని కోరింది. గతేడాది అక్టోబరులో గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభమైనప్పటి నుండి జరిగిన దాడుల్లో 3823మంది మరణించగా, 15,859మంది గాయపడ్డారు. చర్చలు జరిపేందుకు సైనిక బలగాలు అవకాశం ఇవ్వాల్సి వుందని, ఆ అవకాశం ఇప్పుడు లభించిందని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జేన్ నోయల్ బారట్ వ్యాఖ్యానించారు.

కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయిల్ కేబినెట్ 10-1 ఓట్ల తేడాతో ఆమోదించిన తర్వాత మంగళవారం పొద్దుపోయిన ప్రధాని నెతన్యాహు టెలివిజన్‌లో ప్రసంగించారు. లెబనాన్‌లో జరిగే పరిణామాలపై కాల్పుల విరమణ ఎంత కాలం అమల్లో వుంటుందనేది ఆధారపడి వుంటుందని ఆయన స్పష్టం చేశారు. హిజ్బుల్లా ఒప్పందాన్ని ఉల్లంఘించి, తిరిగి ఆయుధాలు చేబూనడానికి ప్రయత్నిస్తే కచ్చితంగా తాము దాడి చేస్తామని ఆయన నొక్కి చెప్పారు. రాకెట్ ప్రయోగించినా, సొరంగం తవ్వినా, క్షిపణుల ట్రక్కును తీసుకువచ్చినా ఇలా ఏ చర్యలు చేపట్టినా దాడి తప్పదని హెచ్చరించారు. బైడెన్ కూడా ఇజ్రాయిల్ ఆత్మ రక్షణ హక్కు అంటూ దీన్ని సమర్థించారు.

అంతకుముందు కాల్పుల విరమణ ఒప్పందానికి జరుగుతున్న కసరత్తుపై లెబనాన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఎలియాస్ బుసాబ్ మాట్లాడుతూ, నెతన్యాహు లాంటి వ్యక్తితో ఏ విషయంపై కూడా హామీ వుండదని వ్యాఖ్యానించారు.

ఇజ్రాయిల్ ఎందుకు ఆమోదించింది ?

దాదాపు 14 మాసాలుగా ఇజ్రాయిల్ సైనిక బలగాలు గాజా, లెబనాన్‌ల్లో సాగిస్తున్న దాడుల్లో భయంకరమైన నష్టాలను చవిచూస్తున్నాయి. పైగా అంతర్జాతీయంగా ఇజ్రాయిల్ ఒంటరిదైపోయింది. ఇజ్రాయిల్‌పై ఆయుధ ఆంక్షలు విధించాలని పలు దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతర్జాతీయ న్యాయస్థానం నెతన్యాహు అరెస్టుకు వారంట్లు కూడా జారీ చేసింది. పైగా నెతన్యాహు ప్రభుత్వంలో నెలకొన్న అంతర్గత ఉద్రిక్తతలు కూడా మరో కారణంగా వున్నాయి. ఈ అన్ని కారణాలతో కాల్పుల విరమణ ప్రతిపాదనను అంగీకరిస్తూ, తాము విజయం సాధించామని చెప్పుకోవాలని నెతన్యాహు భావిస్తున్నారు.

ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభానికి రండి

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అయ్యన్నపాత్రుడు, రఘురామ ఆహ్వానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు నిర్వహించే ఓరియంటేషన్ కార్యక్రమ ప్రారంభానికి రావాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆహ్వానించారు. బుధవారం నాడిక్కడ పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్‌ను అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు త్వరలో నిర్వహించనున్న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. దీనికి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అంగీకరించారు. లోక్‌సభ సెక్రటేరియట్ ప్రతిపాదిత ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు అవసరమైన సహాయాన్ని అందించింది. అనంతరం మాజీ ప్రధాన మంత్రి హెచ్‌డి దేవగౌడను కలిశారు.

పివి సునీల్‌పై చర్యలేవీ : డిప్యూటీ స్పీకర్

తన కేసులో అసలు సూత్రధారి పివి సునీల్ కుమార్ పై చర్యలు ఏవి అని ఎపి డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నించారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ పివి సునీల్ కుమార్ ప్రధాన నిందితుడని, ఆయన తులసి వనంలో గంజాయి మొక్క లాంటి వారని అన్నారు. పివి సునీల్ కుమార్‌కి లుక్ ఔట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పివి సునీల్ కుమార్ దేశం విడిచి పారిపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర పోలీసులపై ఉందన్నారు. సునీల్ కుమార్, విజయ్ పాల్ అంతా ఒక ముఠా అని అన్నారు. తనను టార్చర్ చేసిన వారికి న్యాయస్థానంలో తప్పకుండా శిక్ష పడుతుందనే నమ్మకం ఉందని అన్నారు.

రోహింగ్యాలపై నేరాలకు పాల్పడిన మయన్మార్ సైనిక నేతపై చర్యలు ?

- అరెస్టు వారెంట్ జారీ యోచనలో ఐసిసి

నెపిడా : ముస్లిం మైనారిటీలైన రోహింగ్యాలను హింస, వేధింపులకు గురి చేయడం ద్వారా మయన్మార్ మిలటరీ నేత మిన్ ఆంగ్ హ్లేయింగ్ మానవాళికి వ్యతిరేకంగా పాల్పడిన నేరాలకు అరెస్టు వారంట్లు జారీ చేయాలని భావిస్తున్నట్లు అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం (ఐసిసి) ప్రాసిక్యూటర్ బుధవారం తెలిపారు. మయన్మార్, బంగ్లాదేశ్‌ల్లో రోహింగ్యాలను వేధిస్తూ, వారిని దేశం నుండి తరిమివేసినందుకు నేరపూరితమైన బాధ్యత వహించడానికి తగిన కారణాలు వున్నాయా లేదా అన్న అంశంపై ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీ నిర్ణయించనుంది. అయితే వారు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితి అంటూ లేదు. కానీ అరెస్టు వారంటు జారీ చేయాలంటే కనీసం మూడు నెలలు పడుతుందని అంచనా. కాగా దీనిపై మయన్మార్ పాలక జుంటా ప్రతినిధి వ్యాఖ్యానించడానికి తిరస్కరించారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, మాజీ రక్షణ చీఫ్ యోవ్ గాలంట్‌లకు అరెస్టు వారంట్లు జారీ అయిన నేపథ్యంలో మయన్మార్ నేతపై కూడా ఈ తరహా చర్యలు చేపట్టాలని అమెరికా సహా పలు దేశాలు ఐసిసిపై ఒత్తిడి తెస్తున్నాయి. దాంతో ఈ విషయంపై ఆలోచన చేస్తున్నట్లు ఐసిసి ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. 7,30,000వేల మందికి పైగా రోహింగ్యా ముస్లింలు బంగ్లాదేశ్‌కు పారిపోయారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. కాగా ఊచకోత ఆరోపణలను మయన్మార్ తిరస్కరిస్తోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోలేదని, తీవ్రవాదులపైనే తమ చర్యలని చెబుతోంది.

జెఎంకి అదనపు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

విధానాలపై చర్చించారు. "బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుంది. ఈ విధానానికి ఏపి అటవీశాఖ కస్టోడియన్‌గా వ్యవహరిస్తుంది. ఈ ప్రతిపాదనను పరిశీలించడి. ఏపి అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈ-వేలంతో రెవెన్యూ పెరుగుతుంది. ఏపి అటవీ ప్రాంతంలోనే ఎర్ర చందనం దొరుకుతుంది. కేంద్రం నిబంధనలను సవరించి ఏపికి వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగం కస్టోడియన్ గా ఉండేందుకు ఏపికి అవకాశం దక్కేలా చూడాలి. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానంతో కొనసాగుతుంది" అని వివరించారు.

బిఎల్ సంతోష్‌తో పవన్ భేటీ

బిజెపి జాతీయ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌తో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారాహి డిక్లరేషన్ ప్రతిని ఆయనకు అందజేశారు. అలాగే, ఈ సమావేశంలో రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది.

ఫార్మాలో విషవాయువు లీక్

(మొదటి పేజీ తరువాయి)

శ్వాస సమస్యతో బాధపడుతున్న సిహెచ్ వీరశేఖర్, టి.చిన్నికృష్ణల పరిస్థితి విషమంగా ఉంది. రాజేష్, పాపారావు, అనిల్ కుమార్, విజయ భాస్కర్, శాంతి కుమార్ ఆక్సిజన్‌పై చికిత్స పొందుతున్నారు. ప్రమాద విషయం బయటకు పొక్కకుండా యాజమాన్యం ప్రయత్నించడం వల్లే ఒక కార్మికుడు మృత్యువాత పడ్డాడని, సకాలంలో చికిత్స అందిస్తే అమిత్‌బాగ్ మరణించే వాడు కాదని తోటి కార్మికులు చెబుతున్నారు.

విచారణకు కలెక్టర్ ఆదేశం

ప్రమాదంపై కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. విషవాయువు లీకేజీ సమయంలో తొమ్మిది మంది కార్మికులు శ్వాస, దగ్గుతో బాధపడ్డారని తెలిపారు. ప్రమాద పరిస్థితిని సిసి టివి పుటేజీ ద్వారా తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధితుల నుంచి ఫిర్యాదు అందినట్లు కలెక్టర్ తెలిపారు.

బాధితుల ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్న సిఎం

ప్రమాదంలో అస్వస్థతకు గురైన కార్మికుల ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని వారిని ఆదేశించారు. కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి తుహిన్ సిన్హా కలిసి గాజువాకలోని పవన్‌సాయి ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి : సిపిఎం, సిఐటియు

మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించాలని, అస్వస్థతకు గురైన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ప్రమాద స్థలాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ సందర్శించారు. ఫార్మా పరిశ్రమల్లో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కార్మికుల ప్రాణాలు పోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా ఉండడం వల్లే తరుచూ ఇటువంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు కమిటీలు వేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప, ఆ కమిటీల నివేదికలను బహిర్గతం చేసి ప్రమాదాలకు కారణమైన కంపెనీ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.

ఎన్‌టిపిసిలోకి అడ్డగోలుగా అదానీ!

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయని, అదానీ ఆధీనంలోకి ఎన్‌టిపిసి వెళితే పోర్టు ఆదాయం పడిపోతుందన్నారు. అదానీతో విశాఖ పోర్టు అనుభవం చూస్తే... 2014లో బెర్తు తీసుకుని నాలుగేళ్లపాటు వ్యాపారం సరిగ్గా చేయలేకపోయాడు. ఆయనతో పాటు బెర్తులు తీసుకున్న వైజాగ్ సీ పోర్టు, వేదాంత సమర్థవంతంగా కార్గో చేసుకున్నాయి. కానీ, తాను పోర్టు బెర్తు తీసుకుని ఆర్థికంగా నష్టపోయానంటూ 2021లో రూ.280 కోట్లు పరిహారం తనకు ఇవ్వాలంటూ పోర్టుపై కేంద్రంలోని బిజెపి ద్వారా ఒత్తిడి తెచ్చాడు. బెర్తును తిరిగి స్వాధీనం చేసుకోవడానికి విశాఖ పోర్టు అధికారులు నానాపాట్లూ పడి ఎట్టకేలకు స్వాధీనం చేసుకోగలిగారు. విశాఖ ఉక్కుకు ముడి ఖనిజాన్ని, బొగ్గును రవాణా చేసే గంగవరం పోర్టు ఇది వరకే అదానీ పరం అయిపోయింది. దాని ఆధారంగా విశాఖ ఉక్కును అన్ని రకాలుగా ఇబ్బంది పెడుతూ ఆ పరిశ్రమ చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. తాజాగా ఎన్‌పిటిసి (సింహాద్రి)కి కీలకమైన బొగ్గు రవాణా కూడా ఈ కార్పొరేట్ సంస్థ చేజిక్కితే కీలక ప్రభుత్వరంగ పరిశ్రమ మనుగడ కూడా ప్రమాదంలో పడుతుంది.

విప్లవ నేత కాస్ట్రోకు అరుణాంజలి !

- వర్ధంతి సందర్భంగా హాజరైన జనసంద్రం

హవానా : మన జ్ఞాపకాల్లో వారు రగిలించిన జ్వాలలు రగులుతున్నంత కాలమూ వీరులకు మరణం లేదు. ఇందుకు విరుద్ధంగా, లక్షలాదిమంది ప్రజల ఆకాంక్షలకు, గౌరవానికి చిహ్నంగా మారిన వ్యక్తులను మనం విస్మరిస్తే ఇక మనం మన గమ్యాన్ని పోగొట్టుకున్నట్లే. ఒక వెయ్యి సంవత్సరాలు గడిచినా కూడా హవానా యూనివర్శిటీ మెట్లు ప్రతి నవంబరు 25వ తేదీన జన సంద్రంతో పులకిస్తాయి. ఆ జనాల మదిలో ఫైడెల్ కాస్ట్రో పేరు ప్రతిధ్వనిస్తూ వుంటుంది. ఆ మహా విప్లవ వీరుడు మనల్ని వదిలివెళ్ళి ఈ నెల 25 నాటికి 8 సంవత్సరాలైన సందర్భంగా ఈ సోమవారం కూడా ఇవే దృశ్యాలు చోటు చేసుకున్నాయి.

ఈ నెల 25 సాయంత్రం జరిగిన కార్యక్రమానికి క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రటరీ, దేశ అధ్యక్షుడు మిగుయెల్ డియాజ్ కానెల్, పొలిటికల్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షుడు, సెంట్రల్ కమిటీ నిర్వహణా కార్యదర్శి ప్రభృతులు హాజరయ్యారు. తమ ప్రియతమ నేతకు విప్లవాంజలి ఘటించారు.

కాస్ట్రో చూపిన దారిలో ముందుకు సాగుతూ, ఆయన కన్న కలలు న్యాయం, శాంతిలను సాకారం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని రివల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్ఎఆర్) పొలిటికల్ డైరెక్టరేట్ అధిపతి అయిన మేజర్ జనరల్ విక్టర్ రోజో రామోస్ పేర్కొన్నారు. నేడు మనం పెను సవాళ్ళను ఎదుర్కొంటున్నాం, అనేక ప్రతికూలతలు, పరిమితులు కూడా వున్నాయి. అయితే అవసరాలు వనరులను అధిగమించవచ్చు కానీ సంకల్పశక్తిని, మనిషి సృజనాత్మకతను అధిగమించలేవని మనకు చూపించిన మహా నేతను మనం ఇక్కడ స్మరించుకోవాల్సి వుందని రోజో రామోస్ వ్యాఖ్యానించారు.

దీటుగా జవాబిస్తాం

- ట్రంప్ సుంకాల బెదిరింపుపై మెక్సికో అధ్యక్షురాలు

మెక్సికో సిటీ : తమ ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తే దానికి దీటుగా జవాబిస్తామని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షబ్నమ్ స్పష్టం చేశారు. తాను బాధ్యతలు చేపట్టిన తొలి రోజే మెక్సికో, కెనాడా, భారత్ ల నుండి వచ్చే ఉత్పత్తులపై భారీగా సుంకం విధించే ఉత్తర్వుపై సంతకం చేస్తానంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై మెక్సికో నేత పై విధంగా స్పందించారు. ఇలాంటి పెనాల్టీలు వల్ల అమెరికాకు వెళ్ళే శరణార్థులు లేదా మాదకద్రవ్యాల రవాణా ఆగదని, పైగా ఇరు దేశాల్లో ద్రవ్యోల్బణం, నిరుద్యోగానికి కారణమవుతాయని తెలిపారు. దానికి బదులుగా ఈ సవాళ్ళను ఎదుర్కోవడంలో పరస్పరం సహకరించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. విధించిన ప్రతి పన్నుకు ప్రతిగా తాము కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇరు దేశాల మధ్య ఉమ్మడి వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు స్తంభించేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ఈ మేరకు ఆమె ట్రంప్‌నకు మంగళవారం ఒక లేఖ రాశారు. చట్టవిరుద్ధమైన ఇమ్మిగ్రేషన్, ఫెంటానిల్ మాదకద్రవ్యాల సంక్షోభం నేపథ్యంలో ట్రంప్ సోమవారం మాట్లాడుతూ కెనడా, మెక్సికో, చైనా ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చరించారు.

అమెరికా నుండి భారీగా ఆయుధాలు అక్రమ రవాణా అవుతున్నాయని వాటివల్ల మెక్సికో తీవ్రంగా ఇబ్బందులు పడుతోందని షబ్నమ్ చెప్పారు. అయినా ఇలా టారిఫ్‌లు విధించడం వల్ల కలిగే ప్రయోజనాలేంటని ఆమె ప్రశ్నించారు. అధిక టారిఫ్‌ల వల్ల మెక్సికోలో ప్లాంట్‌లు వున్న అమెరికా కార్ల తయారీ సంస్థలు జనరల్‌మోటార్స్, ఫోర్డ్ వంటి కంపెనీలు దెబ్బతింటాయన్నారు.

మీకోసం

డబ్బాలో నిల్వ చేసుకున్న మసాలా పాడవ్వకుండా ఉండాలంటే అందులో కొంచెం గళ్లుప్ప వేయాలి.

జీవన సౌరభం

జీవితం అంటే సమయం. సమయం ఎంతో విలువైనది. ప్రతి రోజును, ప్రతి నిమిషాన్ని ఉపయోగపడే విధంగా వాడుకోవాలి.

కనువిప్పు



సింగన్నదొరపాలెం గ్రామంలో శీనయ్య అనే ఆసామి నివసిస్తున్నాడు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. తెలుపు, నలుపు రంగుల్లో ఉండే రెండు కోడిపుంజులు కూడా అతని దగ్గర ఉన్నాయి. నల్ల కోడిపుంజుకి శీనయ్య అంటే ఎంతో ఇష్టం. రోజూ శీనయ్య మంచం దగ్గర పడుకునేది. తెల్లారేసరికి కొక్కొరోకొ అంటూ శీనయ్యను నిద్రలేపేది.

ఒకరోజు గ్రామదేవత కోటమ్మ తల్లి మొక్కు విషయం శీనయ్యకు గుర్తుకు వచ్చింది. ఆ తరువాత ఆదివారం ఉదయాన్నే తలస్నానం చేసి ఉతికిన బట్టలు కట్టి నల్ల కోడిపుంజును పట్టుకుని సైకిలుపై కోటమ్మ తల్లి గుడికి బయలు దేరాడు. కొంత దూరం వెళ్ళేసరికి ఛాతీలో నొప్పిరావడంతో సైకిల్ అదుపు తప్పి తుప్పల్లో పడిపోయాడు. వంటిమీద తెలివి లేదు. కోడిపుంజు శీనయ్య దగ్గరికి వచ్చి చూసింది, అరిచింది అయినా కదలక పోయేసరికి రోడ్డు మీద నిలబడి కొక్కొరోకో అంటూ ఏకధాటిగా అరవసాగింది. దారంట పోతున్నవారు విని 'ఇది శీనయ్య కోడిపుంజులా ఉంది. ఇక్కడ ఎందుకు ఉంది?' అనుకుంటూ దగ్గరికి వెళ్లి చూశారు. తుప్పల్లో తెలివి తప్పి పడివున్న శీనయ్య వాళ్లకి కనిపించాడు. వాళ్లంతా కలసి శీనయ్యను హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. కోడిపుంజు కూడా వదలకుండా వాళ్ల వెంటే వెళ్ళింది. వైద్యుడు చికిత్స ప్రారంభించి 'మీరు సకాలంలో తీసుకురాబట్టి ఇతడికి ప్రాణాపాయం తప్పింది' అన్నాడు.

కాసేపటికి శీనయ్యకు తెలివి వచ్చింది. నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. ఎదురుగుండా కిటికీలో నల్ల కోడిపుంజు మసగ్గా కనిపించింది. 'మొక్కుబడి పేరుతో నిన్ను బలి ఇవ్వాలి అనుకున్నాను. కానీ నువ్వు అమితమైన ప్రేమతో నన్ను బతికించావు. నువ్వు మూగజీవివి, నేను మూర్ఖుడిని' అని తల్చుకుంటూ కుమిలిపోయాడు. అతడి కళ్లంట నీళ్ళు ధారాపాతంగా కారాయి. అతడి ఆరోగ్యం కుదుట పడటంతో మర్నాడు శీనయ్యను ఇంటికి తీసుకు వచ్చారు. ఆ రోజు తరువాత శీనయ్య ఇంకెప్పుడూ మొక్కుబడి గురించి ఆలోచించలేదు. కోడి పుంజులను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాడు.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

షేక్ నాజర్ వలి,
2వ తరగతి,
ఎం. పి. పి. ఎస్,
వానపాముల (హెచ్.డబ్ల్యు),
పెద పారుపూడి మండలం,
కృష్ణా జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

గ్రామం అభివృద్ధి చెందాలని..

గ్రామాలు, నగరాల్లో ఉండే ప్రజలకు ప్రభుత్వ పథకాలు, హక్కులు, వంటి విషయాలపై కాస్త అవగాహన ఉంటుంది. గిరిజన ప్రాంతాల్లో అది మృగ్యం. ఎంతలా అంటే ఏ ప్రభుత్వ పథకమూ వారి దరి చేరదు. ఏదేని ప్రభుత్వ సాయం కోసం అభ్యర్థిస్తే అందినంత కాడ దోచుకునే దళారులు ఎక్కువగా ఉంటారు. ఇంత అమాయక గిరిజనులకు న్యాయం చేయాలని ఎన్నో సంస్థలు, ఎంతోమంది వ్యక్తులు చేతులు కలుపుతారు. అలా మహారాష్ట్ర ధడ్‌గావ్‌లో ఓ యువ బృందం నడుం బిగించింది. ఆదివాసీల్లో చైతన్యం తీసుకువచ్చి తద్వారా సమాజాన్ని చైతన్యపథంలో ముందుకు నడపాలని వారంతా చేయి చేయి కలిపారు. సాంకేతికతను వారధిగా చేసుకున్నారు. బాల కార్మికవ్యవస్థ, పరిశుభ్రత, లంచం వంటి వివిధ అంశాలపై వరుసగా డాక్యుమెంటరీలు, షార్ట్ ఫిలిమ్స్, వీడియోలు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

'ఆదివాసీ జనజాగృతి' పేరుతో 50 మంది సభ్యులతో 2016 నుండి నితేష్ భరద్వాజ్ (33), నందౌర్బార్ గ్రామంలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నారు. నితేష్ మొదట ఓ ఫెలోషిప్ ప్రోగ్రాం కింద గ్రామస్తులను అనుసంధానిస్తూ వీడియోలు తీయడం ప్రారంభించారు. ఆ వీడియోలపై ఆసక్తితో హైస్కూల్ స్టూడెంట్స్ అతని చుట్టూ తిరిగేవారు. వాళ్లని ప్రోత్సహించే నెపంతో నితేష్ గ్రామంలోని సమస్యలపై మొదటిసారి ఒక వీడియో చేశారు. దాన్ని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. అది బాగా వైరల్ అయ్యింది. దాని తరువాత బాలకార్మిక వ్యవస్థపై ఓ వీడియో చేశారు. అది అప్‌లోడ్ చేసిన తరువాత గ్రామంలో నితేష్ ప్రయత్నానికి ఊహించని ఫలితం వచ్చింది. 'టీ తాగుదామని టీస్టాల్‌కి వెళితే అక్కడ పనిచేసే పిల్లలను షాపు యజమాని దాచేసేవాడ'ని నితేష్ గుర్తు చేసుకున్నారు. అప్పటి నుండే నితేష్ గ్రామంలోని సమస్యలపై దృష్టిపెట్టాలనుకున్నారు.

నితేష్ ప్రయత్నాలకు వస్తున్న గొప్ప స్పందనను చూసి రాకేష్ పవారా, అర్జున్ పవారా కూడా అతనితో చేయి కలిపారు. ఇక్కడి నుండి వాళ్ల ప్రయత్నాలు మరింత ముందుకు వెళ్లాయి. మొదటగా ఏళ్లకు ఏళ్లుగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరాతీశారు. వాటిపై స్పందించేవారిని ఒక బృందంగా తయారుచేశారు. సమస్యను సేకరించడం, వివరించడం, అవగాహన కలిగేలా వీడియోలు చేయడంపై కసరత్తు చేశారు. 'నితేష్‌తో పనిచేయడం మొదలుపెట్టిన తరువాతే మా గ్రామంలో, మా చుట్టూ ఎన్ని సమస్యలున్నాయో అర్థమైంది' అని చెబుతాడు రాకేష్. 'రేషన్ కార్డు కోసం మా గ్రామంలో చాలామంది దళారులకు కొంత మొత్తం చెల్లించేవారు. అది ఉచితంగా పొందే వీలుందని మా వీడియోల ద్వారా చెప్పాం' అంటూ తమ అనుభవాలని కూడా రాకేష్ వివరించారు.

నితేష్ ప్రయత్నాలకు ప్రభుత్వ అధికారుల నుండి ప్రశంసలు, ప్రోత్సాహకాలు కూడా వచ్చేవి. 'స్వచ్ఛ భారత్ మిషన్'పై అవగాహన కల్పించేందుకు నితేష్ బృందం గ్రామస్తులందరితో ఓ డాక్యుమెంటరీ చేసింది. అది కలెక్టరు దృష్టికి వెళ్లి, ఆయన కూడా అందులో భాగమయ్యారు. ఇది నితేష్ బృందానికి లభించిన గొప్ప ప్రోత్సాహం. ఆ తరువాత నితేష్ కృషి గురించి తెలుసుకున్న కలెక్టరు గ్రామంలో ఓపెన్ ఛానెల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుచేశారు.

ప్రొజెక్టరు ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ వీడియోలు ప్లే చేసే అవకాశం కల్పించారు.

ఈ బృందంలోనే సావి పవారా (32) వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తోంది. మహిళల సమస్యలపై మాట్లాడడం, వీడియోలు చేయడం ఆమె పని. నితేష్ బృందం చేసే వీడియోల్లో పిల్లలు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. 'ఇంట్లో ఉండే సమస్యలపై వాళ్ల గొంతుకలు కూడా ఈ వీడియోలు వినిపిస్తుంటాయి. తద్వారా పెద్దల్లో మార్పు వస్తోంది' అంటున్నారు నితేష్. కోవిడ్ టైంలో కూడా ఈ బృందం శక్తివంచన లేకుండా కృషి చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలను స్థానిక భాషలో చూపించేందుకు బృందంలో ప్రతి ఒక్కరూ కృషిచేశారు.

సమస్యలపై అవగాహన కల్పించడంతోనే నితేష్ బృందం సరిపెట్టుకోలేదు. గ్రామస్తులకు జరిగే అన్యాయాలపై ప్రశ్నించడం కూడా చేస్తోంది. ఒకసారి ఒక మహిళ దగ్గర ఉన్న 9 మేకలు విషప్రయోగం వల్ల చనిపోయాయి. అవే ఆమెకి జీవనాధారం. అయితే ఆ సమాచారం ఏ మీడియాలోనూ ప్రచారం అవ్వలేదు. దీంతో ఆమెకి రావాల్సిన ప్రభుత్వ పరిహారం అందకుండా పోయింది. ఈ విషయంపై నితేష్ బృందం ఓ వీడియో చేసింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. వెంటనే ఆ మహిళకి పరిహారం అందింది. ఇలా ఎంతోమందికి నితేష్ బృందం ప్రభుత్వ సాయం అందేలా చేస్తోంది.

ఎన్నాళ్ల నుండో మరమ్మతు పనులు ఆగిపోయిన రహదారి నిర్మాణం కూడా వీళ్ల చొరవ వల్లే పూర్తయ్యింది. 16 ఏళ్లుగా నిలిచిపోయిన బ్రిడ్జి పనులు కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తూ, అందుకు అవసరమైన రూ.45-47 కోట్లను అధికారులు మంజూరు చేశారు. బ్రిడ్జి ప్రాజెక్టు వీడియోను సమర్థవంతంగా నిర్వహించిన బృందంలోని ఓ సభ్యుడు గ్రామ సర్పంచి ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించాడు. అతనితోనే ఈ విజయ పరంపర ఆగిపోలేదు. బృందంలో పనిచేసే 14 మంది సభ్యులు వారి వారి విద్యార్హతలను బట్టి ప్రభుత్వ శాఖల్లో వివిధ పోస్టుల్లో నియమింపబడ్డారు.

నితేష్ బృందానికి యూట్యూబ్‌తో పాటు కొన్ని స్వచ్ఛంధ సంస్థలు కూడా ప్రోత్సాహకాలు ఇచ్చాయి. 'గుర్తింపులు, బహుమతలు మాకు వద్దు. మా కృషి వల్ల మా గ్రామం గురించి అందరికీ తెలియాలి. దానికోసమే మేము పనిచేస్తున్నాం' అంటున్న నితేష్ ఇక నుండి గ్రామంలో వేళ్లూనుకొన్న మూఢ నమ్మకాలపై కూడా దృష్టి పెట్టాలనుకుంటున్నారు. వీటిపై గ్రామస్తుల్లో అవగాహన తెచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమాలు రూపొందించాలని బృందానికి మార్గదర్శకాలు ఇస్తున్నారు. సమాజ చైతన్యంతోనే అభివృద్ధి సాధ్యమని నిరూపిస్తున్న నితేష్ బృందం కృషి ఎంతోమందికి స్ఫూర్తిదాయకం.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68